RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 12 సంచిక : 328 గురువారం, ఫిబ్రవరి 20, 2025, పేజీలు - 8 వెల : 3/-




# అదానీపై కేసులో ట్విస్ట్

## భారత్ సాయం కోరిన అమెరికా

### మోడీ ఏం చేస్తారు?

**అమెరికా :**కరవమంటే కప్పకు కోపం.. విడవమంటే పాముకు కోపంలా మారింది కేంద్రంలోని మోడీ సర్కార్ పరిస్థితి. ఇప్పుడు మోడీకి సన్నిహితుడిగా ముద్రపడిన గౌతం అదానీ విషయంలో అమెరికా విచారణ జరుపుతుండడంతో నరేంద్రమోడీ ప్రభుత్వం ఎలా ముందుకెళుతుందన్నది ఆసక్తిగా మారింది.. ట్రంప్ తో సన్నిహిత సంబంధాలున్న మోడీ తన కు అత్యంత ఆప్తుడిగా ముద్రపడ్డ అదానీ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడన్నది ఆసక్తి రేపుతోంది.అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) తాజాగా భారత పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ , ఆయన మేనల్లుడు సాగర్ అదానీలపై ఉన్న ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి భారత న్యాయ మంత్రిత్వ శాఖ సహకారాన్ని కోరింది. ఈ ఆరోపణలు ప్రకారం, అదానీ గ్రూప్ అధినేతలు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ (సుమారు ?2,200 కోట్లు) లంచం ఇచ్చి, అదానీ గ్రీన్ ఎనర్జీ ద్వారా విద్యుత్ కొనుగోలు చేయించారని, కంపెనీ యొక్క వ్యతిరేక అవినీతి విధానాల గురించి అమెరికా పెట్టుబడి దారులను తప్పుదారి పట్టించారని పేర్కొంది.ఎస్ఈసీ, న్యూ యార్క్ జిల్లా కోర్టుకు, గౌతమ్ అదానీ, సాగర్ అదానీలకు నోటీసులు అందించేందుకు భారత న్యాయ మంత్రిత్వ శాఖ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపింది, ఎందుకంటే వారు ప్రస్తుతం భారతదేశంలో ఉన్నారు. అమెరికా కస్టడీలో లేరు.



# గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ రచ్చ..

## కేంద్రప్రభుత్వం వర్సెస్ రాష్ట్రప్రభుత్వం!



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణపైన రచ్చ కొనసాగుతుంది. రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం తాము ఇచ్చే భూములకు ప్రభుత్వం ఇస్తామని చెప్పిన పరిహారం సరిపోదని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తు న్నారు. ఈ క్రమంలో నింద కేంద్రం పైన వేయా లని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వమే రైతుల విషయంలో సానుకూలంగా లేదని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్నట్టు గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ పరిహారం విషయంలో జరుగుతున్న రచ్చ అంతా ఇంతా కాదు. రైతులు నిరసనలు చేస్తూ భూసేకరణను అడ్డుకుంటున్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం తక్కువ పరిహారం నిర్ణయించటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు వాపోతున్నారు. అయితే నేషనల్ హైవే కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, ఇందుకు కేంద్రం డబ్బులు చెల్లిస్తుంది.రాష్ట్రప్రభుత్వం సరైన ధర నిర్ణయించి కేంద్రానికి పంపాలని రైతులు కోరుతున్నారు. అయితే కేంద్రమే పరిహారం విషయంలో నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వం , రాష్ట్రమే రైతులకు అన్యాయం చేస్తుందని కేంద్రం చెప్తున్న పరిస్థితి ఉంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పరిహారం విషయంలో కేంద్రంపై అపవాదు వేయడం సమంజసం కాదుతెలంగాణ రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని చెప్తున్న రైతాంగానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తమ మద్దతు తెలిపారు.

# ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

## : హరీష్ రాజు



**జన్నారం:** ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అలాంటప్పుడే గుర్తింపు ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజు అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఇందనపెల్లిలోని ఉప కేంద్రాన్ని బుధవారం మధ్యాహ్నం జాతీయ ఆరోగ్య మిషన్ పీఆర్సీటీ సభ్యులు డాక్టర్ రమణ, శ్రీనివాస్ సందర్శించారు.ఈ సంద ర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను, వ్యా ధుల గూర్చి తీసుకుంటున్న చర్యలు, ఉద్యోగులను,మందుల వివరాలను, రిజిస్టర్లను సక్రమ నిర్వర్తించడం వైద్య సిబ్బంది సమయపాలనను వారు అడిగి తెలుసుకున్నారు.వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, రోగులకు మెరుగైన చికిత్సలు అందించాలన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని రోగుల కోసం రూ.లక్షల ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలాగా గర్భవతులకు సూచనలు చేయాలని ఆయన తెలిపారు.డిజిటల్ మిషన్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలను అందించాలని ఆయన సూచించారు.జాతీయ కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, పరీక్షలు చేయాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ పీఆర్సీటీ డాక్టర్లు ఇక్కడి వైద్య సేవల గురించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# అజ్ఞాత వాసాన్ని వీడనున్న కేసీఆర్..

## త్వరలో అమెరికా టూర్



**అమెరికా:**బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పాస్ పోర్టు రెన్యువల్ చేసు కోవడం వెనుక ఆయన మనవడు హిమాన్షు ఉన్నాడని ప్రచారం జరుగుతోంది. చాలా కాలంగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో ఉంటున్న కేసీఆర్ ను అమెరికా రమ్మంటూ హిమాన్షు కోరడంతో ఆయన తన పాస్ పోర్టు రెన్యువల్ చేసుకోవాల్సివచ్చిందని చెబుతున్నారు. మన వడి కోరిక మేరకు తొలిసారి అమెరికాలో అడుగుపెడుతున్న గులాబీ బాస్.. అక్కడ తెలంగాణకు చెందిన ఎన్ఆర్ఐలతో ప్రత్యే కంగా సమావేశమయ్యే అవకాశాలు ఉన్నా యంటున్నారు. దాదాపు రెండు నెలలు కేసీ ఆర్ విదేశీ పర్యటన ఉంటుందని గులాబీ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కేసీఆర్ అమెరికా పర్యటనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి కనిపి స్తోంది. రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి దాదాపు దశాబ్దకాలం అధికారంలో ఉన్న కేసీఆర్ కేవలం రెండు సార్లు మాత్రమే విదేశీ పర్యటనకు వెళ్లారు. సీఎం హోదాలో ఓ సారి సింగాపూర్, మరోసారు చైనాలో కేసీఆర్ పర్యటించారు. ఇక ఇప్పుడు లైఫ్‌లో ఫస్ట్ టైం అమెరికాకు కేసీఆర్ వెళ్లనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు 14 నెలలగా ఫామ్ హౌజ్ కే పరిమితమైన కేసీఆర్.. ఉన్నట్లుండి అమెరికాకు వెళ్లడం పొలిటికల్ సర్కిల్స్ లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.తన మనవడి కోరిక కాదనలేక కేసీఆర్ ఫామ్ హౌస్ లో అజ్ఞాత వాసాన్ని వీడుతున్నారని అంటున్నారు. కేటీఆర్ కుమారుడు హిమాన్షు ఉన్నత చదువులు నిమిత్తం ప్రస్తుతం అమెరికాలోనే ఉంటున్నారు. కేసీఆర్‌కు హిమన్షుతో ప్రత్యేక అనుబంధం ఉంది. ఈ విషయాన్ని పలు సందర్భాల్లో కేసీఆర్ స్వయంగా ప్రకటించారు. మరోవైపు అమెరికా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సైతం కేసీఆర్ ను అమెరికాకు అహ్వానించింది. ఈ మధ్యే ఎర్రవెల్లిలో కేసీఆర్ ను కలిసి ఫోరం చైర్మెన్ లక్ష్మణ్ తో కూడిన 15 మంది సభ్యుల బృందం కేసీఆర్ అమెరికా రావాలని కోరారు. దీంతో అజ్ఞాత వాసాన్ని వీడి అమెరికాలో అడుగుపెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారని చెబుతున్నారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్ రావుకు ఊరట

**ఢిల్లీ :**ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, రాధా కిషన్ రావుకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే విధించింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్య లు చేపట్టవద్దని హైకోర్టు ఇచ్చింది.తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో హరీశ్ రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు.




### ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్..

## టికెట్‌పై భారీ డిస్కౌంట్

**హైదరాబాద్:**తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు అదిరిపోయే న్యూస్ చెప్పింది. విజయవాడ రూట్‌లో ప్రయా ణించే వారికి ప్రత్యేక రాయితీలను ప్రకటించింది ఆర్టీసీ యాజమాన్యం. లహరి-నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో ఏకంగా 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. అలాగే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం రాయితీ ఇస్తు న్నట్లు వెల్లడించింది. ఈ డిస్కౌంట్ ఆఫర్‌ను ప్యాసింజర్లు ఉపయోగించుకోవాలని సంస్థ కోరింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం సంస్థ అఫీషియల్ వెబ్‌సైట్ సందర్శించాలని రిక్వెస్ట్ చేసింది.

# వనపర్తి జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం

## 4 వేల కోళ్లు మృతి



**వనపర్తి జిల్లా , ఫిబ్రవరి 19:** జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే ఈరోజు ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోద్చేశారు. అయితే నాలుగువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు.కోళ్లు చనిపోవడంపై రైతు ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజమాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. ఈరోజు ఉదయం నుంచి వరుసగా కోళ్లు చనిపోయాయి.

# మిఠాయిలు పంచితే సస్పెండ్ చేయరా కేటీఆర్?



**హైదరాబాద్:**ఉద్యోగి తన ఉద్యోగాన్ని చేసుకుంటూ పోతే సరి. వ్యక్తిగత అభిరుచుల్ని ప్రదర్శించటం అంత మంచిది కాదు. అందులోనూ రాజకీయ అంశాలకు సంబంధించి మరింత అప్రమత్తంగా ఉండాలి. ఈ విషయంలో చేసే పొరపాట్లకు భారీగా మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా స్కూ ల్లో ప్రిన్సిపల్ మిఠాయిలు పంచటం తప్పా? అని ప్రశ్నిస్తున్నారు మాజీ మంత్రి కేటీఆర్.హైదరాబాద్ మహానగర శివారు పరిధిలోని ఒక పాఠశాలలో ప్రిన్సిపల్.. విద్యార్థులకు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మిఠాయిలు పంచటంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై కేటీఆర్ మండిపడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు నాడు స్కూల్లో మిఠాయిలు పంచితే తప్పా? అని ప్రశ్నిస్తున్నారు. 14 ఏళ్ల పాటు అహింసాయుత పోరాటం చేసి.. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి.. తెలంగాణ ఆత్మగౌరవాన్నినిలబెట్టిన కేసీఆర్ పుట్టిన రోజున విద్యార్థులకు మిఠాయిలు పంచితే తప్పా? అని ప్రశ్నిస్తూ.. సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డికి వస్తే మాత్రం స్కూల్లో ఆయనకు పూలు చల్లి.. విద్యార్థుల చేత సెల్యూట్ చేయిస్తారా? అని ప్రశ్నిస్తున్నారు.

### ఈరోజు రాత్రి ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

# కీలక నేతలతో భేటీ



**ఢిల్లీ :**ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో నేడు రాత్రి ఢిల్లీ చేరుకోనున్న ముఖ్యమంత్రి.. అక్కడ కేంద్ర మంత్రులతో కీలక భేటీలు నిర్వహించనున్నారు. ఈ భేటీలలో హోంమంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో చంద్రబాబు భేటీ అయ్యే ఛాన్సుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై, అలాగే ఇతర సాయంపై చర్చించనున్నారు.ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కేంద్ర సహాయం పొందేందుకు ఈ భేటీ ఎంతో కీలకంగా మారనుంది. రాష్ట్రంలో జరుగుతున్న పలు ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేసేందుకు నిధుల విడుదల చేయాలని అమిత్ షాతో ముఖ్యమంత్రి సమాలోచనలు చేయనున్నారు. దీంతోపాటు ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు.

# గ్రూప్-1 బాధితులతో బండి సంజయ్ ర్యాలీ

**హైదరాబాద్:** గ్రూప్-1 బాధితులకు మద్దతుగా కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ ర్యాలీ నిర్వహించారు. నిరుద్యోగులను కలిసేందుకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి నగరంలోని అశోక్ నగర్ లైబ్రరీకి బండి సంజయ్ భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఇందులో సంజయ్ తో పాటు పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇవాళ ఉదయం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ ను కలిసిన గ్రూప్-1 బాధితులు తమ గోడును వెల్లబోసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం



జారీ చేసిన ఉత్తర్వుల వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని అభ్యర్థులు వాపోయారు. హాస్టల్లలో చదువుకుంటున్న తమను బయటకు లాక్కొచ్చి దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. గట్టిగా ప్రశ్నిస్తే... మాపై నక్సల్స్ అని ముద్ర వేసి భయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాముడి వనవాసం మాదిరిగా 12 ఏళ్లపాటు పరీక్షల కోసం ఎదురు చూడాల్సి వచ్చిందన్నారు. తెలుగు అకాడమీ సిలబస్ కూడా చదవాల్సిన అవసరం లేదని ప్రభుత్వం చెబుతోందని వాపోయారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**చౌటకూర్ //వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 19 :** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని చెక్రియల్ లొ చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి సందర్భంగా బుధవారం పలు సంఘాల నాయకులు చక్రియల్ లోని చత్రపతి శివాజీ జయంతి ఘనంగా జరుపుకున్నారు ఉప్పరి దేవదాస్ మాట్లాడుతూ మహాజన వర్గాలకు సమాజాలకు చెందిన అణగారిన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ ల తోపాటు అభ్యుదయ ప్రగతిశీల ప్రజాస్వామిక భావజాల మరాఠీ హిందూ రాజ్యాధినేత చత్రపతి శివాజీ అని కొనియాడారు కార్యక్రమంలో శివాజీ యూత్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సదాశివపేట పట్టణంలోచత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభయంత్ర లో దేశ్ పాండే





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా సదాశివాపేట పట్టణం లో ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. శివాజీ సేన, హిందూ సంఘాల ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని గాంధీ చౌక్ శాస్త్రి రోడ్ హైవే గుండా చత్రపతి శివాజీ విగ్రహ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణపుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, యువకులు పట్టణ ప్రజలు నాయకులు హిందూ సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుమ్మడిదల దీక్షలో పాల్గొన్న గౌడ సంఘం సభ్యులు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీలో డంప్ యార్డ్ కి వ్యతిరేకంగా గౌడ సంఘం సభ్యులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ వద్దంటూ నినాదాలు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, గ్రామస్తులు, ఉన్నారు.

# విద్యార్థుల ప్రాణాలు లెక్కచేయని శ్రీ చైతన్య స్కూల్

### విద్యార్థుల ఇంటింటికి స్కూల్ యాజమాన్యం అఖిల ఆత్మహత్య స్కూల్ వల్ల కాదని బుకాయింపు






**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్:** మేడ్చల్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం అఖిల తల్లిదండ్రులు బంధువులు బిఆర్ ఎస్, బిజెపి, నాయకులు ఆందోళనకు దిగారు ప్రిన్సిపల్ రమాదేవి మరియు స్కూల్ యాజమాన్యం ఫీజు వేధింపులు తాళలేక విద్యార్థిని అఖిల ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు ఇంత విషాదం జరిగిన శ్రీ చైతన్య యాజమాన్యం నిమ్మకు నీరతినట్టు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే ఘటన జరిగి వారం గడుస్తున్న అధికారులు యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకి తెలియాలని బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఆందోళనకు దిగారు అఖిల ఆత్మకు శాంతి కలగాలంటే ప్రిన్సిపల్ రమాదేవికి శిక్ష పడాల్సిందే అంటూ స్థానికులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఛత్రపతి శివాజీకి గీతం లో ఘన నివాళి

### 395వ జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తిని స్మరించుకున్న ఉన్నతాధికారులు





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో బుధవారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు శివాజీ అజేయ స్ఫూర్తిని, దార్శనిక నాయకత్వాన్ని, భారత చరిత్రకు చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ వీ.ఆర్.శాస్త్రి, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ జి.శివకుమార్, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ఆర్.బందన్ కుమార్ మిశ్రా, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అధ్యాపక సభ్యులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి, శివాజీ మహారాజ్ శాశ్వత వారసత్వాన్ని, ఆయన నిలబెట్టిన విలువలను ప్రతిబింబిస్తూ, ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పించారు.ఒక మహా నాయకుడిని స్మరించుకోవడం ఫిబ్రవరి 19, 1630న పూణేలో శివనేరి కోటలో జన్మించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక దార్శనిక యోధుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు. సైనిక చతురత, పరిపాలనా నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన ఆయన బలమైన, స్వావలంబన పాలనా వ్యవస్థకు పునాది వేశారు. 1674లో ఆయన పట్టాభిషేకం మరాఠా సామ్రాజ్యం యొక్క అధికారిక స్థాపనను సూచిస్తుంది. ఇది మొఘల్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రతిఘటన, స్వరాజ్యం ఆకాంక్షను సూచిస్తుంది. శివాజీ మహారాజ్ పాలన, ఆయన ప్రగతిశీల విధానాలు, వ్యూహాత్మక యుద్ధం, న్యాయం పట్ల నిబద్ధత వంటివి విభిన్నంగా ఉండేవి. ఆ వారసత్వాన్ని భారతదేశ చారిత్రక, సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగంగా చేస్తాయి.ఛత్రపతి శివాజీ మహారాజ్ కు గీతం ఇచ్చిన నివాళి జాతీయ చిహ్నాలను గౌరవించడంలో, భవిష్యత్ తరాలకు వాటి విలువలను అందించ డంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

# మార్షల్ ఆర్ట్స్ విభాగంలో “ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు 2025” లో సత్తాచాటిన చిన్నారులు

### మార్షల్ ఆర్ట్స్ విభాగంలో “ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు 2025” లో సత్తాచాటిన చిన్నారి కట్ట తేజశ్రీ , ఖుషీ శర్మలను అభినందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** :బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జనవరి 21 తేదీన 2025 ఇంటర్నేషనల్ రైసింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు పోటీలు నగరంలోని బంజారాహిల్స్ బిర్లా ప్లానిటోరియంలో జరిగాయి. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులు దాదాపు 400 మంది పాల్గొన్నారు. కాగా వీరిలో కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పలు సర్టిఫికెట్లు, బహుమతులు పొందిన విద్యార్థులు, బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దేవేందర్ గౌడ్ వద్ద శిక్షణ పొందుతున్న ఖుషి శర్మ, కట్ట తేజశ్రీ కి 2025 ఇంటర్నేషనల్ రైసింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో “ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025” అవార్డు గ్రహీత చిన్నారులను తేజశ్రీ, ఖుషి శర్మలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చిన్నారులను కట్ట తేజశ్రీ ని, ఖుషి శర్మ లను అభినందిస్తూ రానున్న రోజుల్లో ఉత్తమ ప్రతిభతో మరిన్ని అవార్డులు సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరును తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే, ఐజేయు ప్రెస్ క్లబ్ మెంబర్, విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక కుత్బుల్లాపూర్ ఇన్చార్జ్ నాగ బాబు, కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, ఎలక్ట్రానిక్ మీడియా కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మెంబర్, తెలంగాణ కుత్బుల్లాపూర్ ప్రతినిధి దుర్గారావు.

# మహిళల అభివృద్ధిలో మలబార్ గోల్డ్ సేవలు అభినందనీయం







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** :సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాలలో మలబార్ గోల్డ్ వారి ఆధ్వర్యంలో వివిధ కళాశాలల అమ్మాయిలకు అందించిన విద్యా స్కాలర్షిప్ కార్యక్రమము విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా సివిల్ సీనియర్ జడ్జ్ మరియు డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ అయిన బి రమేష్ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ బాలు పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ను అందించడం అభినందనీయమని సామాజిక సేవలో భాగంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం, వృద్ధ ఆశ్రమాన్ని నిర్వహించడం కాకుండా పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఎనిమిది వేల రూపాయల చొప్పున అందించడము చాలా గొప్ప విషయమని భవిష్యత్తులో వీరి సేవలో అమ్మాయిలకే కాకుండా పూర్తి పేద విద్యార్థులైన అబ్బాయిలకు కూడా విస్తరిస్తే బాగుంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్ మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధిలో మలబార్ గోల్డ్ వారి యొక్క సేవలు అభినందనీయమని అన్ని రంగాలలో మహిళలు రాణించడం భారతదేశానికి శుభ పరిణామం అని దానితోపాటు బాలికల విద్యాభివృద్ధికి తమ వంతు సేవను ప్రతి సంవత్సరం అందించడం ముఖ్యంగా ఈ సంవత్సరము సంగారెడ్డి జిల్లాలో 192 మంది బాలికలకు ఒక్కరికి ఎనిమిది వేల నుండి పదివేల రూపాయలు చొప్పున స్కాలర్షిప్ గా అందించడము సంతోషకరమైన విషయం అని తెలిపినారు. మలబార్ గోల్డ్ చందానగర్ శాఖ అధికారి అయిన దీపక్ మాట్లాడుతూ తెలంగాణ మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా తమ శాఖలు మహిళలు మరియు వృద్ధులకు వివిధ రకాలుగా సేవలను అందిస్తున్నాయని తమ శాఖ ఉన్నత అధికారులు తమకు ఎల్లవేళల అండదండలుగా ఉండడం వల్లనే ఇది సాధ్యమవుతుందని పేద విద్యార్థులకు తమ సంస్థ చేయూతని ఇవ్వడము మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమానికి ఇతర అతిథులుగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల అధికారి కాసిం బేగ్ సదాశివపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బంగ్లా భారతి , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుమలత మాట్లాడుతూ మలబార్ గోల్డ్ చందానగర్ శాఖ వారు తమ కళాశాలలకు చెందిన పేద విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో ఆర్థిక సహాయాన్ని అందించడం వల్ల భవిష్యత్తులో వారు ఉన్నత చదువులు చదవడానికి ప్రోత్సహించినట్లు అవుతుందని తెలిపినారు. జిల్లా క్రీడల అధికారి సంగారెడ్డి జిల్లా లోని అన్ని డిగ్రీ కళాశాలలకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేంకు క్రీడా సామగ్రిని అందించడము పట్ల అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు తారా కళాశాలకు చెందిన విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ చందానగర్ శాఖకు చెందిన అధికారులు కళాశాల వైస్ డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా శివాజీ జయంతి ఉత్సవాలు

### పాల్గొన్నా మాజీ చైర్మన్ చంద్రారెడ్డి..





**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నాగారం మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీలోని పలు కాలనీల లో శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యానికి గడగడలాడించి అఖండ భారతావనిలో కాషాయ ధ్వజాన్ని ఎగిరేసినా మహాయోధుడు అని కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత హైందవ సమాజాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. సాక్షాత్ జగదాంబ భవాని మాత సాక్షాత్కారం పొంది అమ్మవారు ప్రసాదించిన ఖడ్గంతో పోరాటాలు చేసి అఖండ భారత్ గడ్డపై కాషాయ ధ్వజాన్నీ ఎగిరే సి వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి పోరాటపటిమ, పాలన సంస్కరణలు, సమయపాలన, దైవభక్తి మన బిజేపీ కార్యకర్తలు అనుసరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ, బొమ్మిడి బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బుద్దవరం లక్ష్మి, మాజీ మున్సిపల్ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్, రామక్కపేట రవీందర్ రెడ్డి. నక్క కిషోర్ గౌడ్, మామిడి జంగారెడ్డి, అల్లూరి శ్రీనివాసరాజు, సూర్య శేఖర్ రెడ్డి, నిత్యానందం, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వం రావు, మాధవరావు, జూపల్లి నరేష్, రాకేష్ గౌడ్, సురేందర్ రెడ్డి, మల్లేష్ , మధు గౌడ్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి స్పెషల్ క్లాస్ పరిశీలన

### మండల విద్యాధికారి యన్.శంకర్





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** :సంగారెడ్డి జిల్లాసదాశివపేట. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపూర్ పాఠశాలలో సాయంత్రం పూట జరుగుతున్న ప్రత్యేకతలను మండల విద్యాధికారి ఎన్ శంకర్ ఆకస్మికంగా పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థుల నిదేశించి మాట్లాడుతూ మండల విద్యాధికారి ఎన్.శంకర్ ప్రతిరోజు హాజరై కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని విందు వినోదాలకు వెళ్లకూడదని టీవీలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని ప్రణాళిక ప్రకారం చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాల పొట్టి పల్లి కూడా దర్శించడం జరిగింది అని మండల విద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో సబ్జెక్టు ఉపాధ్యాయురాలు ఎస్ స్వరూప రాణి పిఆర్పి రాజేష్ విద్యార్థులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో ఘనంగా శివాజీ జయంతి ర్యాలీ

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్‌చెరు సంగారెడ్డి: వీర శివాజీ యువసేన మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలో శివాజీ జయంతి ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు వేలాది మంది యువకులు హాజరై, దేశభక్తిని ప్రదర్శించారు.ర్యాలీ పాండవ్యాల తాళం, సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి నినాదాలు మధ్య ఎంతో వైభవంగా ప్రారంభమైంది. ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క సాహస, ధైర్యం, ధర్మ నిబద్ధత యువతకు స్ఫూర్తిగా నిలిచేలా వేడుకలు సాగాయి.ఈ కార్యక్రమానికి వివిధ సామాజిక, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరై, శివాజీ జీవిత గాధను వివరించారు. యువత శివాజీ మహారాజ్ సిద్ధాంతాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. కేసరియా జెండాలు పట్టుకుని, శివాజీ నినాదాలతో



యువకులు పట్టణ వీధులను కాంతిమంతం చేశారు.స్థానిక ప్రముఖులు, సంఘ నాయకులు శివాజీ మహారాజ్ సేవలు, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి విలువలు గురించి ప్రసంగించా రు. ఈ వేడుకల్లో క్రమశిక్షణ, ఐక్యత, శాంతి వాతావరణాన్ని కొనసాగించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయబడ్డాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి నివాళులర్పించి, ఆయన సిద్ధాంతాలను పాటించేలా ప్రతిజ్ఞ చేశారు. నిర్వాహకులు ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# డంప్ యార్డ్ తో నిరసనలతో అట్టుడుకుతున్న గుమ్మడిదల

**15 వరోజు దీక్ష లో గుమ్మడిదల**
**గౌడ సంఘం సభ్యులు**
**నేషనల్ హైవే పై అర్ధనగ్నగా రైతు**
**జేసీ నాయకులను నిరసన**
**పెద్ద సంఖ్యలో మహిళల తో నిరసన ర్యాలీ**
**కొత్తపల్లి నల్లవల్లి గ్రామాల్లో**
**కొనసాగుతున్న దీక్ష శిబిరాలు**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ లో 152 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ వ్యతిరేకంగా గత 15 రోజులుగా వినూత్నగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి ఇందులో భాగంగా బుధవారం రోజు గుమ్మడల గౌడ సంఘం సభ్యులు దీక్షలో కూర్చొని గా రైతు జేఏసీ నాయకులు అర్ధ నగ్నంగా నేషనల్ హైవేపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు అడుగడుగునా పోలీస్ నిర్బంధం కొనసాగుతున్న నిరసనలు ధర్నా దీక్షలు ర్యాలీలు మండల కేంద్రం అటుకుతుంది డంపింగ్ యార్డ్ పనులు ఆపకపోతే ప్రాణాలు




అర్పించడానికి సిద్ధమని రైతు జేఏసీ నాయకులు ప్రకటించారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇక్కడ ప్రజల మనోభావాలను గుర్తించి డంపింగ్ యార్డ్ పనులను ఆపాలని ఈ సందర్భంగా రైతు జేఏసీ నాయకులు కోరారు మండల పరిధిలోని నల్లవల్లి కొత్తపల్లి గ్రామాల్లో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి కార్యక్రమంలో రైతు జేఏసీ అధ్యక్షుడు చిమ్ముల జైపాల్ రెడ్డి, రైతు మహిళా జేఏసీఅధ్యక్షురాలు మల్లమ్మ, చిమ్ముల గోవర్ధన్రెడ్డి,మాజీ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, రైతుసంఘం అధ్యక్షుడు సదానందరెడ్డి, మద్దు బాల్రెడ్డి,బాలకృష్ణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఏడాదిలో 50 వేలకు పైగా ప్రభుత్వ కొలువులు...

**మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి..**
**నిరుద్యోగులకు అండగా ప్రజా ప్రభుత్వం...**
**పట్టభద్రుల మద్దతు కాంగ్రెస్ పార్టీ కే..**
**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో**
**కాంగ్రెస్ గెలుపు ఖాయం..**
**నీలం మధు ముదిరాజ్..**
**గజ్వేల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక**
**మరియు పట్టభద్రుల ఆత్మీయ సమావేశం..**





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాదిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఉమ్మడి మెదక్,కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం గజ్వేల్ పట్టణంలోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారికి మద్దతుగా సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ తుంకుంట నర్సారెడ్డి గారి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల, పట్టభద్రుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నీలం మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన జీవన్ రెడ్డి నిరుద్యోగుల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలపై పోరాటం చేశారన్నారు. నిరుద్యోగుల మద్దతు తో అధికారంలోకి



వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అనుగుణంగా ఒక్క ఏడాదిలోనే 56 వేలకు పైగా కొలువులు ఇచ్చి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు. ఒక వైపు వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్ లు ఇస్తూనే మరొక పక్క రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకుని వస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్న విషయాన్ని గమనించాలని కోరారు.గత నెలలో దావోస్ వేదికగా జరిగిన సదస్సులో రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చిన విషయాన్ని ఆయన ఉదహరించారు.యువత కు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పట్టభద్రులు నిరుద్యోగులు మద్దతు కాంగ్రెస్ పార్టీకే లభించిందని ప్రస్తుతం జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ను పట్టభద్రులంతా కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని దీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నిరుద్యోగుల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు మద్దతునిచ్చి పట్టబద్రులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి , డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, పట్టభద్రులు,మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:** సంగారెడ్డి పట్టణంలో శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. సాయిబాబా దేవాలయ ఖమ్మం నుంచి పట్టణ పురవీధుల మీదుగా కాషాయ జెండాలతో జై శివాజీ అంటూ ర్యాలీలో ముందుకు సాయి గారు శివాజీ చౌక్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎందరో మహానుభావులు జీవితంలోకి మనకు దర్శకాలు నిరంతరఫూర్తిదాయకాలు అటువంటి ఎన్నో విషయాలు చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క శిల వైభవం వారి దీక్ష వారికి గల అనుగ్రహం వారికి తీసేయల క్షేత్రంలో గల అనుబంధాలను వివరించిన విషయాలు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా తెలియజేయడం జరిగినది. శివాజీ మహారాజు మహానుభావుడు ఆయన ఈ దేశానికి రెండో గొప్ప సేవలు అందించారు. ఒకటి హర్ష ధర్మాన్ని నిలబెట్టుకోవడానికి గోవులను రక్షించారు. గువ్వల యతేజంగా జరుగుతున్న రోజుల్లో గోవులను రక్షించడానికి జీవన కర్తవ్యం గా పెట్టుకొని కాపాడిన వారు శివాజీ అలాగే రెండవది శ్రీలంకరించి వారికి నమస్కరించడం ఆయన శత్రువులనువివాహం అయిపోయినటువంటి స్త్రీలను కూడా తీసుకెళ్లి మానభంగం చేస్తుంటే ఆ స్త్రీలను రక్షించి కాపాడిన ప్రతి స్త్రీని అమ్మవారిగా చూసి పసుపు



కుంకుమ గాజులు ఇచ్చి నమస్కరించినటువంటి ఘనత శివాజీ యుద్ధంలో తమ శత్రువులు అయినటువంటి పరమసానికి చెందినటువంటి స్త్రీలు తనకి దొరుకుతే ఖైదీలుగా బంధించకుండా వాళ్ళ పెట్టుకుపోయిన వాళ్లకి ఐదో తరగతి సిరప్ ఆ పసుపు కుంకుమ ఇచ్చి వారిని తన తల్లిగా భావించి నమస్కరించి పల్లకిలో చెరలు వేసి వెనక్కి పంపించినటువంటి శివాజీ. శివాజీ మహారాజ్ మహానుభావుడు శివాజీ సనాతన ధర్మాన్ని నిలబెటుట్కొని కోటలు నిర్మించి రెండవ సామ్రాజ్యం ఏర్పాటుకు ఆయన కార్యసిద్ధి కొరకు శక్తి యొక్క అండ అంటే అమ్మవారికే అండ కావాల్సింది శివాజీ మహారాజ్ యొక్క చరిత్ర చదువుతే తెలుస్తుంది అటువంటి రోజుల్లో శ్రీశేల క్షేత్రానికి పెళ్లి ఆ రోజుల్లో శివాజీ అమ్మవారి అనుగ్రహానికి ధాన్యమూర్తులు అయ్యారు. మంత్రులు శ్రీనాధిపతులు ఇదేమిటి శివాజీ మహారాజ్ ఇంత



ప్రొఫడమైన వయసులో ఇంత యుద్ధ సమయంలో కూర్చుంటారు అసలు బయటికి రావట్లేదని అడగపోయారు. శ్రీ భ్రమరాంబ అమ్మవారి ధ్యానం చేస్తూ శివాజీ మహారాజ్ కూర్చుంటే అమ్మవారి ప్రత్యక్షమై నీకు నేను ఒక ఖడ్గాన్ని బహూకరిస్తున్నాను ఇది నువ్వు పట్టుకున్నంత కాలం ఒక యుద్ధంలో నీకు ఎదురు లేదు ఖడ్గాన్ని పట్టుకొని హైందవలో సామ్రాజ్యాన్ని స్థాపించమని కటాక్షించింది.ఆ భవాని ఖడ్గాన్ని చేత పట్టుకుని శివాజీ హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించారు ఇప్పటికీ శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయాలు వెళ్ళినప్పుడు ఏడవపక్కగా పెడుతూ దర్శనానికి కోడి పక్కన తిరగవలసిన చోట తిరగకుండా మెట్లు ఎక్కితే వీరశైవ మఠం కనబడుతుంది ఆ మటన్ మెట్ల మీద నిలబడి చూస్తే ఎన్నో సంవత్సరం అక్కడే కిదికి దిగి కూడా పక్కకి తిరిగితే శివాజీ మహారాజ్ మోకాలు మీద కూర్చుంటే భ్రమరాంబ అమ్మవారు ఆయన ఖడ్గాన్ని బహుకరించిన సన్నివేశం చెక్కబడిన సింహం కనిపిస్తుంది. శివాజీ మహారాజు దేశానికి చేసినటువంటి సేవలు ఎన్నో ఉన్నాయని తెలిపారు.

# డ్రిల్లింగ్ మెషిన్ వైర్ షాక్ కొట్టి చనిపోయిన అయాన్ ఖాన్



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:** తేదీ 19.02.2025 ఆదు సమయం 09.30 గంటలకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో గల వుడ్ కాలనీ లోని ఒక కన్స్ట్రక్షన్ సైట్ లో గల 5 ఫ్లూర్స్ ఉన్న బిల్డింగ్ లో 4 వ ఫ్లోర్ లో ప్లంబింగ్ పని చేయడానికి వెళ్లిన అయాన్ ఖాన్, వయసు: 22 ఇయర్స్, ప్లంబర్, అనే వ్యక్తి ప్లంబింగ్ పని చేస్తుండగా డ్రిల్లింగ్ మెషిన్ వైర్ ను గ్రౌండ్ ఫ్లోర్ నుండి 4 వ ఫ్లోర్ కి వైర్ కనెక్షన్ ఇచ్చి పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు డ్రిల్లింగ్ మెషిన్ వైర్ షాక్ కొట్టి చనిపోయాడు. కంస్ట్రకషన్ సైట్ సూపర్ వైజర్ మోషీన్ ఖాన్ ఎలాంటి ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోకుండా అయాన్ ఖాన్ కి ప్లంబింగ్ పని అప్ప చెప్పడం జరిగినది. చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పేట్ బషీరాబాద్ పోలీసులు.

# సంగారెడ్డి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:** సంగారెడ్డి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కు నిరసనగా సంగారెడ్డి జిల్లా కొత్త బస్టాండ్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో బడ్జెట్ నమోనా కాపీలను దహనం చేసిన సిపిఎం కార్యకర్తలు. బుధవారం నిరాశన తెలిపారు జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్ తో ఎలాంటి ప్రయోగం లేదని తెలిపారు. కార్పొరేట్ వ్యక్తులకు లాభం చేకూరేలా ఆరోపించారు నాయకులు మాట్లాడుతూ. మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలంగా ఉండే బడ్జెట్ పెట్టాలని అలాంటి ఆలోచన లేకుండా కేంద్ర ప్రభుత్వాలు అనాలోచిత మార్గంలో వెళ్లి కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా బడ్జెట్ను ఏర్పాటు చేయడం సరికాదని వారు తెలిపారు.
ప్రతి సంవత్సరం బడ్జెట్లో కార్పొరేట్ వ్యక్తులకు కొమ్ముకాస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్కు నిరసనగా సిపిఎం ముందుంటుందని ఆయన తెలిపారు.

# మంచి ర్యాంకు సాధించిన విద్యార్థిని సన్మానించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్ల క్రాంతి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:** జేఈ ఈ మెన్స్ లో99.17 శాతం సాధించిన సంగారెడ్డి పట్టణానికి చెందిన కార్తీక్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణానికి చెందిన విద్యార్థి మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని తెలిపారు. లక్ష్యం నిర్దేశించుకుని చదవాలని ఆమె పేర్కొన్నారు. కృషి పట్టుదల లక్ష్యసాధనలో చేదించాలని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు.జైఈ ఈ లో మంచి మార్కుల శాతాన్ని సాధించినటువంటి కార్తీక్ ను చూసి అందరూ జిల్లాలో పట్టుదలతో చదివి మార్కులు సాధించుకోవాలని ఆమె తెలిపారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా పదవ తరగతి నుంచి మంచి మార్కుల శాతం పెంచుకొని మంచి ఉద్యోగాల్లో చేరి భవిష్యత్తును నిలబెట్టుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థుల్లో పోటీ ప్రభావం కలిగి ఓడి ప్రపంచంలో ముందుండాలని ఆశయ సాధన తో చదివి ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆమె తెలిపారు.

# వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడాలి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టి మాణిక్యం :**సంగారెడ్డి జిల్లాలో వేసవిలో మంచినీటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలు, మరియు గ్రామ పంచాయతీలలో మంచినీటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కొన్ని ఊర్లలో తండాలలో వస్తున్నటువంటి వార్తల్లో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నామని తెలపడంతో అలాంటి విలేజ్లో తండాలు అన్నిటిని తిరిగి సమస్య లేకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పంచాయతీలలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని బోర్లు లేకుంటే బోర్లు ఉన్న అటువంటి నీటిని తెచ్చి ఊర్లలో అందజేయాలని ఆమె తెలిపారు. ఇలాంటి అప్పుడు సమన్వయంతో పని చేస్తే అధికారులకు మంచి పేరు వస్తుందని ఆమె తెలిపారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఆర్డిఓ రవీందర్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో ఫుడ్‌ఫెస్టివల్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:** సంగారెడ్డి లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కళాశాల విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులకు ఆహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అరుణవై తెలిపారు. విద్యార్థులు డిగ్రీ చదువుతున్న సమయంలోనే వంటలు చేయడం పొడుపు ప్రాసెసింగ్ అంటే తినే పదార్థాలను తయారు చేసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ఆమె తెలిపారు. కాలేజీకి రావడం పోవడం చదవడం కాదు, ఇంట్లో అమ్మానాన్నలకు తోడుగా ఉంటూ గంటలో సాయం కూడా చేయాలని ఆమె తెలిపారు ఇలాంటి అప్పుడు విద్యార్థులు ఫుడ్ ప్రాసెసింగ్ అంటే వంట కార్యక్రమాలు అన్నిట్లోనూ ముందుండాలని ఆమె తెలిపారు. అటు తల్లిదండ్రులకు సాయం చేసినట్టు ఇటువంటి నేర్చుకోవడం అలాగే చదువుకోవడం వంటి పనులు నేర్చుకుంటే విద్యార్థులు ఎంతో కృషి పట్టుదలతో ముందుకు వెళ్తారని ఆమె తెలిపారు.

# వైసీపీ నేత చేతివాటం.. మిర్చీ బస్తాలు మాయం

**గుంటూరు :** గుంటూరు మిర్చి యార్డ్‌లో రైతుల 14 మిర్చి టిక్కీలు మాయమ య్యాయి. మిర్చి యార్డ్‌కు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వచ్చిన సమ యంలో మిర్చి బస్తాలు మెట్టు కట్టిన చోట తోపులాట జరిగింది. భయంతో రైతులు అక్కడి నుంచి దూరంగా వెళ్లిపోయారు. కాసేపటికి తమ బస్తాల వద్దకు వచ్చి చూసుకున్న రైతులకు షాక్ తగిలింది. ఇద్దరు రైతులకు చెందిన 14 మిర్చి టిక్కీలు మాయమయ్యాయి. మిర్చి టిక్కీలు మాయ మవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు. గుంటూరు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అనుచరుడు సానుగంటి చైతన్య మిర్చి టిక్కీలు దొంగిలించినట్లు యార్డ్ అధికారులు గుర్తించారు.ఇసుజు ట్రక్కులో మిర్చి టిక్కీలు చైతన్య తీసుకెళ్తున్నట్లు యార్డ్ సీసీ పుటేజీలలో కనబడింది. రెండు రోజుల కిందట సరుకు అమ్ముకోవడానికి గుంటూరు మిర్చి యార్డ్‌కు పల్నాడు జిల్లా వెల్దుర్తికి చెందిన నారాయణ, వెంకట సుబ్బయ్య అనే రైతులు వచ్చారు. నారాయణ, వెంకట సుబ్బయ్యకు చెందిన 14మిర్చి టిక్కీలను చైతన్య ఎత్తుకెళ్లాడు. యార్డ్ అధికారులు విషయాన్ని పోలీసులకు చెప్పారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. చైతన్య కోసం గాలిస్తున్నారు.

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**శ్రీశైలం:**ఇక శ్రీశైల బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు శ్రీకాళహస్తీశ్వరస్వామివార్ల దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. ఇక ఈనెల 20వ తేదిన తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల దేవస్థానం తరుపున, 21న విజయవాడ ఇంద్రకీలద్రీశ్రీ దుర్గా మల్లేశ్వం స్వామివార్ల దేవస్థానం, ఈనెల 22న ఉదయం కానిపాకం శ్రీవరసిద్ధివినాయకస్వామివార్ల దేవస్థానం తరుపున, సాయంకాలం తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున పట్టవ స్త్రాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించనున్నారు. ఇక 23వ తేది రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇవ్వనున్నారు.లిచలువ పందిర్లులి:శ్రీశైలంకు పెద్ద సంఖ్యలో భక్తులు రాకను దృష్టిలో పెట్టుకొని అవసరమైన ఏర్పాట్లను గావించారు. ఇందులో భాగంగా పలుచోట్ల భక్తులు సెదతీరేందుకు చలువ పందిర్లు వేశారు. దాదాపు 13 ఎకరాల విస్తీర్ణములో ఈ చలువపందిర్లు ఏర్పాటు–చేశారు. మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలలో భాగంగా ఈనెల 19 నుండి 1వ తేది వరకు అన్ని ఆర్జిత సేవలు పరోక్షసేవలు దేవస్థానం అధికారులు నిలిపివే శారు.ఈ ఉత్సవ రోజులలో భక్తులకు శ్రీస్వా మివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అయితే జ్యోతిర్ముడి కలిగియున్న శివదీక్షాభక్తులకు మాత్రం ఉత్సవాలలో అయిదు రోజులపాటు– అనగా 19 నుండి 23 వరకు నిర్ణీత వేళలలో శ్రీ స్వామివారి స్పర్శ దర్శనమునకు అవకాశం కల్పించనున్నట్లు ఆల య అధికారులు ప్రకటించారు.ఉత్సవాలలో ఈనెల 23వ తేది రాత్రి గం.7.30 నుండి మార్చి 1 రాత్రి వరకు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం పూర్తిగా నిలిపి వేయనున్నారు. ఇక ప్రముఖులకు ఉత్సవ రోజులలో 19 నుండి 1 వరకు విరామ దర్శన వేళలో మాత్రమే దర్శనం కల్పించనున్నారు. సర్వదర్శనం క్యూలైన్లలోని భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ విరామ దర్శనం ఏర్పాటుచేశారు. నాలుగు విడతలుగా వారికి అవకాశం ఉంటుంది. ఇందులో రెండువిడతలు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మరో రెండు విడత కల్పించనున్నారు.

ఇక భక్తుల సౌకర్యార్థం మూడు క్యూలైన్లను ఏర్పాటు– చేయడం జరిగింది. ఉచితదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం క్యూలైన్లు ఏర్పాటు– చేయడం గమనార్హం.ఉచితదర్శన క్యూలైను రథశాల నుంచి ప్రారంభమవుతుంది. రథశాల వద్ద నుంచి క్యూలైన్లలో ప్రవేశించిన ఉచిత సర్వదర్శనం భక్తులకు క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయ ప్రవేశం కల్పించబడుతుంది.ఈ సర్వదర్శనం భక్తులకు క్యూ కాంప్లెక్స్ నందు వేచి వుండేందుకువీలుగా మొత్తం 17 కంపార్టుమెంట్లలో ఆయా ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. శీఘ్రదర్శనం (రుసుము రూ.200 లు) క్యూలైను క్యూకాంప్లెక్సు కుడివైపున (క్యాంటిన్ భవనం తొలగించిన చో) నుంచి ప్రారంభమవుతుంది. అతిశీఘ్రదర్శన క్యూలైన్ (రుసుము రూ.500) క్యాంపుకోర్టు భవనము నుండి ప్రారంభమవుతుంది.వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లుల క్యూలైన్ ఉమరామాలింగేశ్వరస్వామి ఆలయం ముందు నుంచి ప్రారంభించనున్నారు.ఈ క్యూలైన్ల ద్వారా వచ్చే భక్తులు వేచివుండేందుకు క్యూకాంప్లెక్స్ నందు మొత్తం 8 కంపార్టుమెంట్లలో ఆయా ఏర్పాట్లు– చేశారు. క్యూకాంప్లెక్స్ లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం, బిస్కెట్లు–, మంచినీరు అందించనున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారుశివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్ :ఇక శివదీక్షను స్వీకరించిన దీక్షాభక్తులను ప్రత్యేక క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతించనున్నారు. ఆలయ ఉత్తరభాగంలోగల చంద్రవతి కల్యాణమండపం నుంచి ఈ క్యూలైన్ ప్రారంభించనున్నారు..శివదీక్షాభక్తులు దర్శనానికి వేచివుండే విధంగా చంద్రవతి కల్యాణమండపంలో మొత్తం 4 కంపార్టుమెంట్లు– ఏర్పాటు– చేశారు..

# రెండు బాంబులు.. ఒకటి తుస్సు.. మరొకటి బ్లాస్ట్!

**గన్నవరం :**బాంబులు ఎన్నో రకాలు.. అయితే పొలిటికల్ బాంబులు కోసం ఎవరూ విని ఉండరు. ఏపీలో మాత్రం ట్రూత్ బాంబులు, పొలిటికల్ బాంబులు ఈ మధ్య పేల్చుతున్నారు. కొన్ని భారీ సౌండ్ చేస్తుంటే.. మరికొన్ని తుస్సుమంటున్నాయి. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టుపై ట్రూత్ బాంబ్ పేల్చుతామని నిన్న వైసీపీ టైమ్ చెప్పింది. రాత్రి 7 గంటలకు టైమ్ బాంబులా ట్రూత్ బాంబు పేల్చి రాష్ట్ర రాజకీయాలను షేక్ చేస్తామని ప్రకటించింది. అయితే అదే టైమ్ కు టీడీపీ ఆటం బాంబు పేల్చింది. దీంతో రెండు పార్టీల పేల్చిన పొలిటికల్ బాంబులు ఏపీలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ సోషల్ మీడియా ముందుగా ఈ ట్రూత్ బాంబులు, టైమ్ బాంబుల కల్చర్ తీసుకువచ్చింది.

# రైల్వే హైదరాబాద్ జనరల్ మేనేజర్ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

### త్వర త్వరితన మేడ్చల్ అండర్ బ్రిడ్జ్ పనులు చేపట్టాలని వినతి పత్రం

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్:** అరుణ్ కుమార్ జైన్ ను జనరల్ మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ హైదరాబాద్ వినతి పత్రం అందజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మేడ్చల్ జిల్లా మేడ్చల్ మున్సిపాలిటీలో ఈ రోజు మేడ్చల్ రైల్వే స్టేషన్ లో సౌత్ సెంట్రల్ రైల్వే హైదరాబాద్ జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ ని మర్యాద పూర్వకం గా కలిసి శాలువాతోసత్కరించి,వినతి పత్రం అందజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కోసం సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైనికి బ్రిడ్జి పనులు ఐదు సంవత్సరాల నుండి నడుస్తు



న్నాయి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలందరికీ చాలా ఇబ్బంది కరంగా ఉంది అని అలాగే పలు పుణ్య క్షేత్రాలు తిరుపతి, షిర్డీ, కాశీ,అయోధ్య పలు పుణ్య క్షేత్రాలకు వెళ్ళాలన్న మేడ్చల్ రైల్వే స్టేషన్ మీదుగా వెళ్తున్న మేడ్చల్ రైల్వే స్టేషన్ లో ఆగడం లేదని దయచేసి కొన్ని ఎక్స్ ప్రెస్ రైలు మేడ్చల్ రైల్వే స్టేషన్ లో ఆపాలని మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ కోరుతూ విజ్ఞప్తి చేశారు వెంటనే స్పందించి తన సిబ్బందితో ఇంతా ఆలస్యం ఎందుకు జరిగిందని అస్సలు అసౌకర్యం ఏమిటో వెంటనే తెలియజేయాలని ఆర్డర్ ఇవ్వడం జరిగింది అలాగే తొందరగా పూర్తి అయ్యేలా చూస్తానని మాట ఇవ్వడం జరిగిందని మహేష్ కురుమ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మహమ్మద్ రంజు,బాసురాది భాస్కర్‌యాదవ్,ఒగ్గు శంకర్ కురుమ,మామిండ్లసత్యనారాయణ (వేణు),వంగేటి హనుమంత్ రెడ్డి,రాగం అర్జున్,వంగేటి రాజిరెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దాయాది పాక్ మొండితనం కాశ్మీర్ విషయంలో అలవి కాని తీర్మానం!



**కాశ్మీర్ :**పాకిస్తాన్ కి భారత్ అంటే ఎపుడూ ద్వేషమే అన్నది పదే పదే రుజువు అవుతూనే ఉంది. పాకిస్తాన్ తన దేశాన్ని తాను చక్కదిద్దుకోలేని స్థితిలో ఉందని జాతీయ వాదులు అందుకే పరిహస్తూంటారు. ఇక తనకు వల్ల కానిది తన పరిధిలో లేనిది అలవి కాని డిమాండ్లు చేయడం పాక్ కి అలవాటే అని అంటు న్నారు.ఇపుడు కూడా పాకిస్తాన్ అలాంటి తీర్మానం ఒకటి చేసింది. కాశ్మీర్ లో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని పాకిస్థాన్ పార్లమెంట్ లో ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి తీర్మా నాలను భారత్ అమలు చేయాలని కూడా కోరింది. కాశ్మీర్ ప్రజలు తమ ప్రజాస్వామిక హక్కులను ఉపయోగిం చుకునేలా భారత్ చేయాలని సూచిస్తోంది .నిజానికి చూస్తే ప్రజాస్వామ్యం అంటూ పాకిస్థాన్ భారత్ కి చెప్పడమే వింత అని అంటున్నారు పాకిస్థాన్ లో ఏ రకమైన పాలన సాగుతోంది అన్నది తెలిసిందే అంటున్నారు. ఇక తనకు సంబంధం లేని తన పరిధిలో లేని అంశాల మీద తీర్మానాలు చేసి అభాసుపాలు కావడం పాక్ కి ఇదే మొదటిసారి కాదని అంటున్నారు. గతంలో అనేక సార్లు పాక్ ఇలాగే చేసింది అని గుర్తు చేసుకుం టున్నారు.కాశ్మీర్ విషయంలో తాజాగా పార్లమెంట్ లో తీర్మానం పెట్టి పాక్ ఏకగ్రీవంగా ఆమోదం పొందేలా చేయడంలో ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదు అని అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ తీర్మానాన్ని కాశ్మీర్ వ్యవహారాల ఇంజనీర్ అమీర్ ముకం పాక్ జాతీయ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన కాశ్మీర్ గురించి చాలా మాటలే చెప్పారు. కాశ్మీరీల హక్కుల కోసం పాకిస్థాన్ నైతికంగా రాజకీయంగా దౌత్య పరంగా మద్దతు ఇస్తుందని చెబుతున్నారు.కాశ్మీరు లో మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని అలాగే అక్కడ నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణులను విడనాడాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విధంగా రూపొందించిన తీర్మానాన్ని పాక్ పార్లమెంట్ లో ఆమోదిం చారు.విషయానికి వస్తే భారత్ లో కాశ్మీర్ అంతర్భాగం అని భారత్ పదే పదే చెబుతూ వస్తోంది. పైగా 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూ కాశ్మీర్ కి ప్రత్యేక హోదా అన్నది ఇక లేదు. అదే విధంగా చూస్తే జమ్మూ అండ్ కాశ్మీర్ రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా రూపొందించబడ్డాయి. ఇక చాలా ఏళ్ళుగా భారత్ పాక్ ల మధ్య సంబంధాలు క్షీణ దశకు చేరుకున్నాయి.ఉవన్నీ పక్కన పెడితే కాశ్మీర్ అన్నది భారత్ లో ఎప్పటికీ భాగమే అని భారత్ చాలా గట్టిగా అనేక అంతర్జాతీయ వేదికల మీద చెబుతూనే ఉంది. ఈ విషయంలో పాకిస్తాన్ చేస్తున్న మొండి వాదనను కూడా తిప్పికొ డుతోంది.కానీ దాయాది పాక్ మాత్రం కాశ్మీర్ జపం వీడడం లేదు.నిజానికి పాక్ లో ప్రజల హక్కులు ఎక్కడ అన్న ప్రశ్న ఆ దేశం వేసుకో వాలని అంటున్నారు. అంతే కాదు ఆకలి, నిరు ద్యోగం అశాంతితో పాక్ అల్లల్లాడిపోతోంది ముం దు తన దేశం మీద పాక్ దృష్టి పెట్టి చక్కది ద్దుకుంటే బాగుంటుందని జాతీయ వాదులు దాయాదికి సూచి స్తున్నారు. ఈ తీర్మానాన్ని భారత్ ఏ మాత్రం సీరియస్ గా తీసు కునే అవకాశాలు లేవని అంటున్నారు. పాక్ తన దేశంలో సమ స్యలను పక్క దోవ పట్టించడానికే అన్న తెస్తున్నారు.

# నాడూ నేడూ మేమే జగన్ కి పోలీస్ కౌంటర్



**విజయవాడ :**తాము ఎపుడూ రాజకీయానికి సెల్యూట్ కొట్టలేదని చట్టం, ధర్మం, న్యాయం, సత్యం అనే నాలుగు సింహాలకే సెల్యూట్ చేస్తామని ఏపీ పోలీసు అధికారుల సంఘం ఘాటైన కౌంటర్ ఇచ్చింది. తాము ఎవరి కోసమో పనిచేయమని లా అండ్ ఆర్డర్ కోసం చట్టబద్ధంగానే పనిచేస్తామని సంఘం అధ్యక్షుడు జె శ్రీనివాసరావు సీరియస్ గానే రియాక్ట్ అయ్యారు. ఇంతకీ పోలీసులకు ఇంత కోపం రావడానికి కారణం జగన్ చేసిన కామెంట్స్. ఆయన తమ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని విజయవాడ జిల్లా జైలులో ములాఖత్ సంద ర్భంగా కలిసారు. అనంతరం మీడియా ముందు ఆగ్రవేశాలు జగన్ ప్రదర్శించారు.ఏపీలో శాంతి భద్రతలు లేవని జగన్ హాట్ కామెంట్స్ చేశారు. ఈ రోజు అధికార పార్టీకి కొమ్ము కాసిన వారిని వదిలి పెట్టబోమని ఆయన అన్నారు. వారు రిటైర్ అయినా లేక సప్త సముద్రాల అవతల ఉన్నా వారిని తెచ్చి మరీ బట్టలు ఊడగొడతామని జగన్ చేసిన ఈ కామెంట్స్ పోలీసులకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి.పోలీసుల సంఘం దీనిని చాలా తీవ్రంగా తీసుకుంది. దాంతో శ్రీనివాసరావు మీడియా ముందుకు వచ్చి జగన్ మీద ఫైర్ అయ్యారు. సీఎం గా పనిచేసిన జగన్ ఈ విధంగా మాట్లాడటం తగునా అని ప్రశ్నించారు. ఆయనే ఈ విధంగా మాట్లాడితే ఇక ఆయన తరువాత స్థాయి వారు వైసీపీలో ఏ విధంగా మాట్లాడుతారో ఊహించగలమా అన్నారు.పోలీసులు ఇపుడు మారిపోయారని వైసీపీ అధినేతకు అనిపించడం చిత్రమని అన్నారు సరిగ్గా ఎనిమిది నెలల క్రితం వీరంతా జగన్ ప్రభుత్వంలో పనిచేసిన వారే అని ఆయన చెప్పారు. మరి ఆనాడూ ఈనాడూ నాలుగు సింహాలకే సలాం చేస్తూ వచ్చారు తప్ప ఎవరికీ కాదని ఆయన స్పష్టం చేశారు.జగన్ మాట్లాడుతున్నది కేవలం రాజకీయ ప్రయోజనాలకు దృష్టిలో ఉంచుకుని మాత్రమే అని అన్నారు. ఏపీలో శాంతి భద్రతలు దిగజారాయని జగన్ వ్యాఖ్యానించడం తగదని అన్నారు. బట్టలూడదీసి నిలబెడతామని జగన్ వ్యాఖ్యానించడం సమంజసమా అని ప్రశ్నించారు. జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు పోలీసుల మనోభావాలను దెబ్బ తీయడమే కాకుండా వారిని పూర్తిగా బెదిరిస్తున్నట్లుగా ఉందని కూడా అన్నారు.ఈ తరహా బెదిరింపులు జగన్ మానుకోవాలని ఆయన కోరారు. జగన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే గౌరవంగా ఉంటుందని అన్నారు. పోలీసులకు రాజకీయాలతో సంబంధం లేదని అన్నింటికీ అతీతంగా వారు విధులను నిర్వహిస్తారని చెప్పారు.జగన్ బెదిరింపులు చూస్తుంటే ఆయనకు చట్టం పట్ల ప్రజాస్వామ్యం పట్ల ఏ మాత్రం గౌరవం లేదని అర్థమవుతోందని శ్రీనివాసరావు విమర్శించారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయిదేళ్ళ పాటు చేసిన వారు ఈ విధంగా మాట్లాడటం దురదృష్టకరమని ఆయన అన్నారు.జగన్ ఈ తరహా వ్యాఖ్యలతో ఏ రకమైన సందేశం ప్రజస్వామ్యాన్ని నమ్మిన వారికి ఇస్తున్నారని నిలదీశారు. జగన్ తాను చేసిన ఈ బెదిరింపు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాల్సిందే అన్నది తమ డిమాండ్ అని ఆయన స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే గతంలో జగన్ సీఎం గా ఉన్నపుడు పోలీసుల మీద టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శలు చేసేవారు. ఆ సమయంలోనూ పోలీసుల సంఘం నుంచి ఇదే రకమైన కౌంటర్లు వచ్చేవి. ఇపుడు వారు వీరు అయ్యారు. పోలీసులు మాత్రం ఎపుడూ తామే కార్నర్ అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎంలుగా చేసిన వారు సైతం అధికారంలో ఎలా ఉంటుందో పాలన గురించి పూర్తిగా తెలిసి మరీ ఈ విమర్శలు చేయడమేంటి అని పోలీసు అధికారులు అంటున్నారు.

# శ్రీవారి ఆలయం వద్ద బూతులతో రెచ్చిపోయిన బోర్డు సభ్యుడు..

**తిరుమల:** కలియుగ దైవమైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో బోర్డు సభ్యుడు బూతులతో రెచ్చి పోయారు. గోవింద నామస్మరణతో మార్మోగాల్సిన తిరుమలలో పాలక మండలి సభ్యుడే.. అక్కడ పని చేసే ఉద్యోగి పై బూతులతో విరుచుకు పడటం వైరల్ అవుతోంది. భక్తుల సమక్షంలోనే.. పవిత్ర మైన ఆలయ మహాద్వారం వద్ద పాలక మండలి సభ్యుడే ఈ రకంగా వ్యవహరించటం పైన శ్రీవారి భక్తులు మండి పడుతున్నారు. పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించిన బోర్డు సభ్యుడి పైన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. బోర్డు సభ్యుడి తీరుతోతిరుమలలో టీటీడీ పాలక మండలి సభ్యుడు ప్రవర్తన పైన భక్తులు మండిపడుతున్నారు. ఆలయ మహాద్వారం గేటు ద్వారా ఎవరినీ బయటకు పంపటం లేదని సమాధానం ఇచ్చినందుకు ఉద్యోగి పై పరుష పదజాలంతో ఆలయం ఎదుటే దూషించారు. బోర్డు సభ్యుడు నరేష్‌కుమార్ వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం తమవారితో కలిసి మహాద్వారం వద్ద కు



చేరుకున్నారు. బోర్డు సభ్యుడి సహాయకుడు గేటు తీయాలని ఉద్యోగి బాలాజీని కోరారు. మహా ద్వారం గేటు ద్వారా ఎవరినీ పంపడం లేదని, అభ్యంతరం ఉంటే ఉన్నతాధికారులను సంప్రదిం చాలని ఉద్యోగి సమాధానమిచ్చారు. ఉద్యోగి పై మండిపాటుదీంతో సహనం కోల్పోయిన బోర్డు సభ్యుడు నరేష్?కుమార్?ఉద్యోగిపై అసభ్య దూషణకు దిగటంతో భక్తులు విస్తుపోయారు. ఉద్యోగిని ఉద్దేశించి బోర్డు సభ్యుడు..నరేశ్ కుమార్ "నిన్ను ఇక్కడ పెట్టిందె వరు, ఏమనుకుంటు న్నావు.. ఎవరితో ఎలా ప్రవర్తించాలో తెలియదా. థర్డ్ క్లాస్ వ్యక్తులను ఇక్కడ ఎవరు ఉంచారు. వాడి పేరేంటి. నీకు ఎవరితో ఎలా ప్రవర్తించాలో తెలియదా" అంటూ...ఉద్యోగి పై బూతులతో రెచ్చిపోయారు. దీంతో, పవిత్రమైన శ్రీవారి ఆలయంలో బోర్డు సభ్యుడు భక్తిశ్రద్ధలతో ఉండకుండా బూతులు మాట్లాడటం ఏంటి అని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగు లు, సిబ్బంది, భక్తులకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే సంయమనం కోల్పోయి వీధిరౌడీలా దూష ణలకు దిగి వ్యక్తం చేస్తున్నారు. భక్తుల ఆగ్రహంసమస్య ఏదైనా ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. బోర్డు సభ్యుడిగా ఉంటూ ఇలా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగులపై పెత్తనం ప్రదర్శించడం ఏంటని భక్తులు మండిపడుతు న్నారు. ఈ సమయంలోనే మహద్వారం వద్దకు చేరుకున్న టీటీడీ వీజీఓ బయటకు పంపారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వెళుతున్నారా? మిస్ కావొద్దు




**హైదరాబాద్ :**హైదరాబాద్ మహానగరంలోని వారు మాత్రమే కాదు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రతి కుటుంబానికి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తో అనుబంధం ఉంటుంది. తాజాగా ఈ రైల్వే స్టేషన్ ను పెద్ద ఎత్తున డెవలప్ చేస్తున్నారు. సుమారు రూ.720 కోట్ల అంచనాలతో భారీ ఎత్తున ఈ రైల్వేస్టేషన్ ను డెవలప్ చేస్తున్నారు.మరో రెండేళ్ల వ్యవధిలో వరల్డ్ క్లాస్ రైల్వే స్టేషన్ గా మార్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో భారీ ఎత్తున పనులు చేపట్టారు. ఈ క్రమంలో ఈ స్టేషన్ కు ఎంట్రీ విషయంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ విషయంలో ఏ మాత్రం అప్డేట్ కాకున్నా.. ఇబ్బందులకు గురి కాక తప్పదు. అందుకే.. తాజాగా చేసిన మార్పులు.. స్టేషన్ లోకి వెళ్లేందుకు వెళ్లే మార్గాల గురించి అవగాహన పెంచుకోవటం చాలా అవసరం. తాజాగా చేసిన మార్పుల ప్రకారం స్టేషన్ లోకి ఎలా వెళ్లాలి? ఎలా బయటకు రావాలి? అన్న విషయంలోకి వెళితే.. ప్లాట్‌ఫామ్ నెం.1కి గణేష్ ఆలయం పక్కన కొత్త ప్రవేశ ద్వారం తెరిచారు. జనరల్ బుకింగ్ కౌంటర్, విచారణతో పాటు 750 మంది ప్రయాణీకులు వెయిట్ చేసేందుకు వీలుగా 500 అదనపు సీటింగ్ సామర్థ్యంతో కొత్త వెయిటింగ్ హాల్‌ను ఏర్పాటు చేశారు.– గేట్ నంబర్ 4 మూసివేశారు. స్వాతి హెూటల్ ఎదురుగా ఉన్న చోట కొత్త ప్రవేశ ద్వారాన్ని ఏర్పాటు చేశారు.– ప్లాట్‌ఫామ్ నంబర్ 10 లో భోయిగూడ వైపు ఉండే ప్రవేశ ద్వారం వద్ద జనరల్ బుకింగ్ తోపాటు.. కొత్త ప్రవేశం ద్వారం తెరిచారు.– స్టేషన్ లో ఎంట్రీ.. ఎగ్జిట్ మార్గాలు.. ప్లాట్ ఫారాలు గుర్తించేందుకు వీలుగా కొత్త సైన్ బోర్డుల్ని ఏర్పాటు చేవారు. ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలపైనా సైన్ బోర్డుల్ని ఏర్పాటు చేవారు.– రైళ్ల రాకపోకలకు సంబంధించిన వివరాల్ని ముందుగానే ఫ్లాట్ ఫారమ్ 1, 10లలో ముందుగానే డిస్ ప్లే చేస్తున్నారు. అదనపు సమాచారం కోసం 139ను సంప్రదించాలని రైల్వే అధికారులు కోరుతున్నారు.

## హైదరాబాద్‌లో 40 డిగ్రీల ఎండ బరాబర్ సెగ



**హైదరాబాద్ :**తెలంగాణలో ఎండ తీవ్రత రోజురోజుకూ విపరీతంగా పెరుగుతోంది. ఉక్కపోతకు గురి చేస్తోంది. ఈ నెల మొదటి వారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలు పగటి ఉష్ణోగ్రత చుక్కలు చూపిస్తోంది. నడివేసవి నాటి వాతా వరణాన్ని తలపి స్తోంది. ఫిబ్రవరి తొలి అర్ధభాగంలోనే రాష్ట్ర ంలో సగటు ఉష్ణోగ్రత 35 నుంచి 37 డిగ్రీలుగా నమోదవుతోండటమే దీనికి నిదర్శనం.వచ్చే నాలుగు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా ఉండే అవకాశం ఉందని తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక మండలి, భారత వాతావరణ కేంద్రం అంచనా వేశాయి. ఫిబ్రవరిలోనే పగటి ఉష్ణోగ్రత గరిష్ఠంగా 40 డిగ్రీలకు చేరే అవకాశాలు లేకపోలేదని అభిప్రాయపడ్డాయి.హైదరాబాద్‌లో ఎండ తీవ్రత మరింత అధికంగా ఉంటుందని టీజీడీపీఎస్ పేర్కొంది. సాధారణంగా ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో 33 నుంచి 36 డిగ్రీల వరకు ఎండ కాస్తుంటుంది. ఈ సీజన్‌లో మాత్రం నాలుగు డిగ్రీలు అధికంగా దీని తీవ్రత ఉండబోతోందని టీజీడీపీఎస్ వైవీ రామారావు అంచనావేశారు. ఈ నెలా చివరి నాటికి ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరవచ్చని చెప్పారు. తొలిసారిగా ఫిబ్రవరిలో 40 డిగ్రీల రికార్డు కావడానికి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.అటు ఏపీలోనూ ఇదే తీవ్రత కనిపిస్తోంది. ఈ నెల 14వ తేదీన కోస్తా, రాయలసీమ జిల్లాల్లో దాదాపుగా 10కి పైగా వేర్వేరు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదు కావడం.. వచ్చే వేసవి తీవ్రత ఎలా ఉండబోతోందనే విషయాన్ని రుచి చూపించినట్టయింద. శుక్రవారం నాడు కర్నూలులో అత్యధిక ఉష్ణోగ్రత 37.4 డిగ్రల ఎండ కాసింది.కోస్తా జిల్లాల్లో గాలిలో తేమశాతం 45 నుంచి 70 శాతం వరకు ఉండగా.. ఈ సంఖ్య రాయలసీమలో 25 నుంచి 45 శాతంగా రికార్డయింది. పొడి వాతావరణం కారణంగా ఎండ తీవ్రత అధికంగా ఉంటోందని విశాఖ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. బంగాళాఖాతం మీదుగా వీస్తోన్న వేడి గాలుల వల్ల పొడి వాతావరణం నెలకొంటోంది.

## ఇది కదా తిరుపతి అంటే



**తిరుపతి:**ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి. ఈ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తుతుంటాయి. శ్రీశైలం, శ్రీకాళహస్తి, మహానంది, క్షీరారామం, సోమారామం, అమరేశ్వర స్వామి, అమరలింగేశ్వర స్వామి, కోటప్ప కొండ, యాగంటి, శ్రీముఖం..వంటి ఆలయాలు భక్తుల సందడితో కోలాహలంగా మారుతుంటాయి.

అంకురార్పణతో..ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి కపిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేడు ఆరంభం అయ్యాయి. ఈ నెల 28వ తేదీ వరకు వైభవంగా కొనసాగనున్నాయి. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు ఆలయ అర్చకులు. సర్వదేవతలనూ ఆహ్వానించారు.తొలి రోజున ఉదయం– ధ్వజారోహణం, రాత్రి హంస వాహనంపై కపిలేశ్వర స్వామివారు ఊరేగుతారు. 20వ తేదీన ఉదయం– సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై దర్శనం ఇస్తారు. 21వ తేదీన ఉదయం– భూత వాహనం, రాత్రి సింహ వాహనంపై భక్తులను కటాక్షిస్తారు.

ముక్కంటికి వ్యాఘ్ర వాహనం..22న ఉదయం– మకర వాహనం, రాత్రి శేష వాహనం, 23న ఉదయం– తిరుచ్చి ఉత్సవం, రాత్రి– నంది వాహన సేవను నిర్వహిస్తారు. 24న ఉదయం– వ్యాఘ్ర వాహనం, రాత్రి గజ వాహనంపై కపిలేశ్వర స్వామివారిని ఊరేగిస్తారు. 25న ఉదయం– కల్పవృక్ష వాహనం, రాత్రి అశ్వ వాహన సేవలు ఉంటాయి.త్రిశూల స్నానం.. ప్రత్యేకం26న ఉదయం రథోత్సవం కన్నుల పండువగా సాగుతుంది. రాత్రి నందివాహనంపై స్వామివారు ఊరేగుతారు. 27న ఉదయం పురుషా మృగవాహనం, సాయంత్రం కల్యాణోత్సవం ఉంటుంది. రాత్రి తిరుచ్చి ఉత్సవాన్ని నిర్వహిస్తారు. 28న ఉదయం త్రిశూల స్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, రాత్రి రావణాసుర వాహనంపై స్వామివారిని ఊరేగిస్తారు.వెలిగిపోతున్న కపిలతీర్థం..ఈ ఉత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు కపిలతీర్థం ఆలయాన్ని సందర్శించే అవకాశం ఉన్నందున.. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశారు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు. చలువ పందిళ్లు వేశారు.

ఎప్పటికప్పుడు అన్నప్రసాదాలు, మంచినీటి వసతిని కల్పించారు. ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు.శ్రీనివాసమంగాపురంలో..

మరోవంక శ్రీనివాసమంగాపురంలో వెలిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు కూడా మంగళవారమే ఆరంభం అయ్యాయి. మొదటిరోజు రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు పరమపద వైకుంఠ నాథుని అలంకారంలో కటాక్షించారు.

మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాలు..అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ స్వామి అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని సేవించుకున్నారు. ఈ రెండు బ్రహ్మోత్సవాలతో తిరుపతి అలరారుతోంది.

# భారత్ లో టెస్లా ఎంట్రీపై ఆనంద్ మహీంద్రా రిప్లైకు ఫిదా కావాల్సిందే



**అమెరికా:**సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ.. తరచూ తన పోస్టులతో అందరి మనసుల్ని దోచుకునే పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా. నిజానికి మహీంద్రా సంస్థకున్న ఇమేజ్ ను మరోస్థాయికి తీసుకెళ్లటంలో ఆనంద్ మహీంద్రా కీలక భూమిక పోషించారని చెప్పాలి. మిగిలిన వారికి ఆయనకు ఉన్న వ్యత్యాసం ఏమంటే.. రెండు వైపులా పదును ఉన్న సోషల్ మీడియాను ఆయన ఎప్పుడూ చాలా కేర్ ఫుల్ గా డీల్ చేస్తారు. వాస్తవానికి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే వారు ఏదో ఒక ఇష్యూలో అడ్డంగా బుక్ అవుతారు. కొత్త సవాళ్లను.. సమస్యల్ని ఎదుర్కొంటారు. ఈ విషయంలో ఆనంద్ మహీంద్రా మినహాయింపుగా చెప్పాలి.తాజాగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన టెస్లా కార్ల కంపెనీ భారత్ లోకి ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధమవుతున్న నేపథ్యంలో..భారత మార్కెట్లోకి టెస్లా వస్తే దాన్ని ఎలా ఎదుర్కొంటారు? దాని నుంచి ఎదరయ్యే పోటీని ఎలా డీల్ చేస్తారు? అంటూ ఒక నెటిజన్ ఆనంద్ మహీంద్రాను ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ.. 1991 ఆర్థిక సంస్కరణలు చేపట్టిన తర్వాత కూడా తమకు ఇలాంటి ప్రశ్నలే ఎదురయ్యాయని.. అప్పుడు మార్కెట్లోకి వచ్చిన దేశీయ.. విదేశీ కంపెనీలైన టాటా.. సుజుకీ లాంటి ఎన్నో ఇతర కంపెనీల పోటీని తట్టుకొని నిలబడిన విషయాన్ని ప్రస్తావించారు.అదే సందర్భంలో మరో ఆసక్తికర అంశాన్ని బయటపెట్టారు. 2018లో ఎలాన్ మస్క్ సంస్థలు ఇబ్బందుల్లో ఉన్న వేళలో.. ఆయనకు మద్దతు ఇస్తూ పెట్టిన పోస్టును షేర్ చేసిన ఆనంద్ మహీంద్రా.. అప్పట్లో ఆయనకు ఎలా మద్దతు ఇచ్చానో ఇప్పుడు అలానే తాను ఉంటానని పేర్కొన్నారు. దీనిపై నెటిజన్లు ఆయన్ను అభినందిస్తున్నారు. తమ ఉత్పత్తులపై తమకు నమ్మకం ఎక్కువని.. అందుకే టెస్లా మార్కెట్ లోకి వచ్చినా తమ సంస్థ ఇప్పుడున్న రీతిలోనే ముందుకు వెళతామని పేర్కొనారు.దేశ ప్రజలు.. వినియో గదారులు ఇస్తున్న ప్రోత్సాహంతో పోటీకి తగ్గట్లు తమను తాము మార్చుకుంటామన్న ఆయన సానుకూల స్పందన నెటిజన్ల మనసు దోచుకునేలా మారింది. ఆనంద్ మహీంద్రా సమాదానాన్ని ప్రశంసిస్తూ పలువురు రీట్వీట్ చేస్తున్నారు. ఎప్పుడు.. ఎక్కడ.. ఎలా.. రియాక్టు కావాలో.. పరిస్థితుల్ని తన కు అనుకూలంగా ఎలా మార్చుకోవాలన్న అంశంపై ఆనంద్ మహీంద్రాకు ఉన్న పట్టు అంతా ఇంతా కాదన్న విషయం తాజా పోస్టుతో అయ్యిందని చెప్పాలి.

# యూట్యూబ్ ల కట్టడికి సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

**ఢిల్లీ:**ఈ కాలంలో జర్నలిస్ట్ అంటే అర్థం మారిపోయింది. ప్రఖ్యాత తెలుగు పత్రికల జర్నలిజం స్కూళ్ల పరీక్ష పాస్ అయ్యి ఆరు నెలల నుంచి ఏడాది ట్రైనింగ్ తీసుకొని డెస్క్ లలో, ఫీల్డ్ మీద పనిచేసి వచ్చేవారే జర్నలిస్టులు అనుకుంటే పొరపాటే.. ఎందుకంటే ఒక మైక్, వీడియో ఉంటే చాలు యూట్యూబ్ చానెల్ మొదలుపెట్టి విశ్లేషణలు చెబితే పెద్ద జర్నలిస్ట్ అయిపోతారు. రాత్రికి రాత్రే జర్నలిజం బ్యాక్ గ్రౌండ్ లేకుండా మాస్ జర్నలిస్ట్ అయిపోతారు. ప్రస్తుత సోషల్ మీడియా విచ్చలవిడి తనంపై సామాన్యులు, రాజకీయ పార్టీలే కాదు సుప్రీం కోర్టు కూడా తాజాగా ఆందోళన వ్యక్తం చేసింది.ఆన్‌లైన్ వేదికల నియంత్రణకు చట్టంలో స్పష్టత లేకపోవడం వల్ల యూట్యూబ్ కంటెంట్ క్రియేటర్లు దీనిని తమ అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని సుప్రీంకోర్టు మంగళవారం అభిప్రాయపడింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, "యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న అనేక కార్యక్రమాల్లో



సముచిత నియంత్రణ లేకుండా అన్నీ చెల్లుబాటవుతున్నాయి. దీనిపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మేము చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేసింది.ప్రముఖ పాడ్‌కాస్టర్ రణవీర్ అల్హాబాదియా కేసును ప్రస్తావిస్తూ, భారతీయ కుటుంబ వ్యవస్థను కించపరిచేలా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమైనవని కోర్టు అభిప్రాయపడింది. "ఈ కేసులో మేము ఇప్పటికే అతనికి నోటీసు జారీ చేశాం. ఇది అత్యంత సున్నితమైన విషయం, దీన్ని నిర్లక్ష్యం చేయలేం" అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.కోర్టు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఆర్.వెంకటరమణిలను ఈ కేసు తదుపరి విచారణలో సహాయం అందించాల్సిందిగా కోరింది. కేంద్ర ప్రభుత్వం సహకరించాలన్న కోర్టు, యూట్యూబ్ వంటి డిజిటల్ వేదికల నియంత్రణలో ఉన్న లోపాలు ఆందోళన కలిగిస్తున్నాయని వ్యాఖ్యానించింది.అంతకు ముందు కోర్టు, రణవీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, "అతని మాటల్లో అశ్లీల భావజాలం కనిపించింది.. ఈ ఆలోచనలను యూట్యూబ్ షో ద్వారా బహిర్గతం చేశారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. మొత్తం గా కుటుంబ వ్యవస్థపై నీచంగా కామెంట్స్ చేసిన యూట్యూబర్ పై ఇంటా బయటా విమర్శలు వచ్చాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా ఈ మాధ్యమంపై అర్థమవుతోంది.


# ఐటీ రిటర్న్ లేట్ అయితే రిఫండ్ రాదా? ఐటీ శాఖ ఏమంటోంది?




**హైదరాబాద్ :**సోషల్ మీడియా విస్తృతి పెరిగిన తర్వాత నుంచి తప్పుడు ప్రచారాలు ఎక్కువ అవుతున్నాయి. ఎవరో ఏదో పోస్టు పెట్టటం.. అది కాస్తా వైరల్ కావటం.. ప్రజల్లో పెరిగే ఆందోళనకు చెక్ పెట్టేలా వివరణ ఇవ్వాల్సి వస్తోంది. తాజాగా ఇదే తరహాలో ఒక ప్రచారం మొదలైంది. ఆదాయపన్ను రిటర్న్ ను దాఖలు చేసే విషయంలో కొత్త ఆదాయపన్ను బిల్లులో కొత్త అంశాల్ని చేర్చారని.. దీని ద్వారా ఐటీ రిటర్న్ దాఖలు ఆలస్యమైతే.. రిఫండ్ రాదన్నది సారాంశం. దీనిపై పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.ఈ తరహా సందేహాలపై మరింత పీటముడులు పడేలా.. అరకొర అవగాహనతో చేసే వ్యాఖ్యలు కొత్త గందరగోళానికి గురయ్యేలా చేస్తుంటాయి. తాజాగా దీనిపై ఐటీ శాఖ స్పష్టతను ఇచ్చింది. వ్యక్తిగత ఆదాయపన్నుచెల్లింపుదారులు ఎప్పటిలానే జులై 31లోపు రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఏదైనా కారణంతో ఆలస్యమైన పక్షంలో జరిమానాతో డిసెంబరు 31 వరకు రిటర్నులు దాఖలు చేసే వీలు ఉంటుంది.రిటర్ను దాఖలు చేసే విషయంలో ఎప్పుడూ చేసినా.. రిఫండ్ తిరిగి రావన్న ప్రచారంలో నిజం లేదంటూ ఐటీ శాఖ స్పష్టం చేసింది. కొత్త ఆదాయపన్ను బిల్లులోని క్లాజ్ 263(1) (ఎ)(9) ప్రకారం పన్ను చెల్లింపుదారుడు నిర్దేశిత గడువులోపు రిటర్నులు దాఖలు చేస్తేనే రిఫండ్ కోరగలడని చెబుతోందని.. ఇప్పుడున్న చట్టం ప్రకారం ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేసినా రిఫండ్ కు అర్హుడేనని గుర్తు చేసింది. ఏదైనా కారణంతో నిర్ణీత సమయంలో పన్ను చెల్లించటంలో ఫెయిల్ అయితే పన్ను చెల్లింపుదారులకు తాజా నిబంధన కష్టంగా మారుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.పలువురు పన్ను నిపుణులు సోషల్ మీడియా వేదికగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు.. అనుమానాలు.. ఆందోళనల నేపథ్యంలో ఐటీ శాఖ పూర్తి స్పష్టతను ఇచ్చింది.కొత్త ఆదాయపన్ను బిల్లులో రిఫండ్ కు సంబంధించి ఎలాంటి నిబంధనలూ మార్పులు చేయలేదని పేర్కొంది. ఒకవేళ ఆలస్యంగా రిటర్ను దాఖలు చేసినా.. రిఫండ్ కు అర్హులేనని పేర్కొంది. కొత్తగా ప్రవేశ పెట్టిన ఆదాయపన్ను బిల్లు ఉభయ సభల ఆమోదం పొంది.. రాష్ట్రపతి సంతకం చేస్తే 2026–27 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి రానుంది.

# ఆధ్యాత్మిక టూరిజం.. మార్కెట్ విలువ లెక్క చెప్పి షాకిచ్చిన రిపోర్టు

**ఫ్రాన్స్ :**రోటీన్ కు భిన్నంగా ఉండేలా చేయటంలో టూరిజం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ టూరిజంలో నమ్మకాలతో ముడిపడి ఉండే ఆధ్యాత్మిక పర్యాటకం పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. విశ్వాసమే.. ఆ పర్యాటకానికి కీలకంగా మారుతుంది. వ్యక్తిగత సంపద పెరిగే కొద్దీ.. తీర్థయాత్రలు.. ఆధ్యాత్మిక అంశాల మీద ఎక్కువగా ఫోకస్ చేయటం కనిపిస్తుంది. ఈ క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా ఉండే ఆధ్యాత్మిక మార్కెట్ ఎంత? అన్న ప్రశ్నకు సమాధానం తెలిస్తే.. ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే..గణాంకాలు అంత భారీగా ఉండటమే దీనికి కారణం.2025లో అంచనా వేసిన ఆధ్యాత్మిక మార్కెట్ విలువ 1,378 బిలియన్ డాలర్లుగా అంచనా వేస్తున్నారు. మరో ఏడేళ్లకు.. అంటే 2032 నాటికి ఈ మార్కెట్



విలువ 2,260 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ట్రావెల్ టూరిజం వరల్డ్ రిపోర్టు చెబుతోంది. అంటే.. ఆధ్యాత్మిక పర్యాటకం సగటున 6.5 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేస్తుందని చెప్పాలి. ఆధ్యాత్మిక టూరిజానికి ఇజ్రాయెల్.. సౌదీ అరేబియా.. భారతదేశంతో పాటు ఇటలీ లాంటి దేశాలు చాలా కాలంగా కేంద్రాలుగా ఉన్నాయి. ఆధ్యాత్మిక టూరిజనం శారీరక – మానసిక శ్రేయస్సుతో మిళితం చేసే వెల్ నెస్ టూరిజంగా మారుతోంది.ఇప్పుడు అమెరికాతో పాటు కెనడాలోనూ స్థానిక ఆధ్యాత్మిక టూరిజం పెరుగుతోంది. వాషింగ్టన్ డీసీలోని బసిలికా ఆఫ్ ది నేషనల్ ష్రైన్ ఆఫ్ ది ఇమ్మాక్యులేట్ కాన్సెప్షన్ కు తాకిడి పెరుగుతోంది. ఈ క్యాథలిక్ చర్చికి భక్తుల తాకిడి అంతకంతకూ పెరుగుతోంది. యూరోప్ లోని స్పెయిన్.. ఇటలీ.. ఫ్రాన్స్ లాంటి దేశాల్లో యూరోపియన్ నాగరికతను అన్వేషించటానికి వీలుగా పర్యాటకుల్ని ఆకర్షిస్తున్నాయి.

# కుంభమేళా పొడిగింపు.. కలెక్టర్ ఏం చెప్పారంటే?

**ప్రయాగ్ రాజ్ :** కొన్ని విషాద ఉదంతాల్ని మినహాయిస్తే మహా కుంభమేళా సూపర్ సక్సెస్ కావటం తెలిసిందే. అంచనాలకు మించి కోట్లాది మంది పుణ్యస్నానాలు ఆచరించటం తెలిసిందే. అంతకంతకూ పెరుగుతున్న కుంభమేళా ఆసక్తి భక్తజనాన్ని ప్రయాగ్ రాజ్ వైపు అడుగులు వేసేలా చేస్తోంది. ఇలాంటి వేళ.. ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రజల్లో పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్న స్పందన నేపథ్యంలో మహాకుంభమేళాను పొడిగిస్తున్నట్లుగా ఒక పోస్టు వైరల్ అవుతోంది. దీంతో కొద్దిపాటి కన్ఫ్యూజన్ పెరుగుతోంది.



ఈ అంశంపై తాజాగా ప్రయాగ్ రాజ్ జిల్లా కలెక్టర్ రవీంద్ర మందర్ క్లారిటీ ఇచ్చారు. మహాకుంభమేళా తేదీలను పొడిగిస్తూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని.. ఎట్టి పరిస్థితుల్లో ముందుగా ప్రకటించినట్లే షెడ్యూల్ ఉంటుందని తేల్చి చెప్పారు. "మహా కుంభమేళా షెడ్యూల్ ను ముహూరతం చూసి నిర్ణయించాం. దాని ముగింపులో ఎలాంటి మార్పు లేదు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే మహాకుంభమేళా ముగుస్తుంది" అని స్పష్టత ఇచ్చారు. ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద జనవరి 13న మొదలైన మహా కుంభమేళా.. ఫిబ్రవరి 26 నాటికి ముగుస్తుంది. పుణ్యస్నానాల కోసం 45 కోట్ల మంది వస్తారని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర సర్కారు అంచనా వేస్తే.. ఫిబ్రవరి 18 నాటికే 55 కోట్ల మంది రావటం.. రానున్న ఎనిమిది రోజుల్లో మరింత భారీగా భక్తులు వస్తారన్న అంచనాలు వినిపిస్తున్నాయి. పుణ్య స్నానాలపై మొదట్లో క్రేజ్ ఒక మోస్తరుగా ఉన్నప్పటికి.. రోజులు గడుస్తున్న కొద్దీ.. మహాకుంభమేళాకు వెళ్లాలన్న ఆసక్తి పెద్ద ఎత్తున వ్యక్తమవుతోంది. ఇలాంటి సమయంలోనే కుంభమేళా తేదీలను పొడిగిస్తారంటూ ప్రచారం సోషల్ మీడియాలో మొదలైంది. అది కాస్తా అంతకంతకూ తీవ్రం అవుతున్న నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ జిల్లా కలెక్టర్ స్పందించి.. స్పష్టత ఇచ్చారు. మహా కుంభమేళాను పొడిగించాలంటూ ప్రభుత్వం నుంచి కానీ.. జిల్లా అధికార యంత్రాంగం నుంచి కానీ ఎలాంటి ప్రతిపాదన లేదన్న ఆయన.. భక్తుల్ని తప్పుదోవ పట్టించే ఈ తరహా ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. త్రివేణి సంగమం పుణ్యస్నానాలకు సంబంధించి మిగిలిన రోజులకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్న ఆయన.. ప్రయాగ్ రాజ్ లో నెలకొన్న భారీ ట్రాఫిక్ నేపథ్యంలో నియంత్రణపై ఫోకస్ పెంచినట్లుగా పేర్కొన్నారు.

# తిరుమలేషుడి చెంతనే టీటీడీ బోర్డు మెంబర్ తిట్ల పురాణం..



**తిరుమల:** తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఓ వివాదం ఈరోజు చోటు చేసుకుంది.. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబెర్ గా చెప్పుకుంటున్న ఒక వ్యక్తి.. సిబ్బందిపై పరుషంగా మాట్లాడిన ఒక వీడియో తాజాగా వైరల్ అయ్యింది. శ్రీవారి సన్నిధిలోనే టీటీడీ ఉద్యోగిపై టీటీడీ బోర్డు సభ్యుడు నరేష్ కుమార్ పరుష పదజాలంతో తిట్టిపోసిన వైనం కెమెరాకు చిక్కింది.

మంగళవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్న టీటీడీ బోర్డు సభ్యుడు నరేష్ కుమార్, అనంతరం తమవారితో కలిసి మహాద్వారం వద్దకు చేరుకున్నారు. అక్కడే ఉన్న టీటీడీ ఉద్యోగి బాలాజీ మహాద్వారం గేటు ద్వారా ఎవరినీ పంపడం లేదని, అభ్యంతరం ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని సమాధానమిచ్చాడు. తిట్లపురాణం అందుకు టీటీడీ బోర్డు మెంబర్‌దీంతో సహనం కోల్పోయిన బోర్డు సభ్యుడు నరేష్ కుమార్ 'థర్డ్ క్లాస్ నా కొడుకువి, నిన్ను ఇక్కడ పెట్టిందెవరు, ఏమనుకుంటున్నావు? ఎవరితో ఎలా ప్రవర్తించాలో తెలియదా? ఏయ్ ముందు నువ్వు బయటకు పో' అంటూ ఉద్యోగిపై బహిరంగంగా తిట్లపురాణం అందుకున్నాడు. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భక్తులు, నెటిజన్లు టీటీడీ బోర్డు సభ్యుడి ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నారు. అధికారాన్ని ఉపయోగించడం సరికాదని, ఆలయంలో మర్యాదగా ప్రవర్తించడం అనివార్యమని వాదిస్తున్నారు.– టీటీడీ స్పందన ఏంటి? ఈ వ్యవహారంపై టీటీడీ అధికారికంగా ఎలాంటి ప్రకటన ఇవ్వలేదు. అయితే, దీనిపై దర్యాప్తు జరిపి సంబంధిత అధికారుల నుంచి వివరణ తీసుకునే అవకాశం ఉంది. భక్తుల పరిపాలనలో, ఆలయ పవిత్రతను దెబ్బతీసేలా ఎవరైనా ప్రవర్తిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.– మరెన్నో వివాదాలు? ఇది కొత్తేమీ కాదు. గతంలోనూ టీటీడీ అధికారులపై, రాజకీయ నేతలపై భక్తులకు, ఉద్యోగులకు అవమానకర ప్రవర్తన చేశారని ఎన్నో ఆరోపణలు వచ్చాయి. అలాంటి ఘటనలు మరోసారి టీటీడీని వార్తల్లో నిలిపేలా చేస్తున్నాయి. అధికారిక హోదాలో ఉన్నవారైనా, ఆలయ నియమాలు ఉల్లంఘిస్తే, వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు, కోరుతున్నారు.

# హైదరాబాద్ కిటకిట ఢిల్లీని దాటేసిందట

**ఢిల్లీ:** వాళ్లు వీళ్లు అన్న తేడా లేదు. సౌత్..నార్త్ అన్న సమస్య రాదు. ఎవరి భాష మాట్లాడినా.. ఎవరో ఒకరు సమాధానం ఇస్తుంటారు. ఫుడ్ కోసం ఇబ్బందులు అసలే రావు. ఇన్ని ప్లస్ పాయింట్లు ఉన్న మహానగరం మన దేశంలో హైదరాబాద్ ఒక్కటి మాత్రమే ఉంటుంది. అందుకే.. ఇప్పుడు అందరి చూపు భాగ్యనగరం మీదనే. గడిచిన కొన్నేళ్లుగా భాగ్యనగరికి అన్ని రాష్ట్రాలకు చెందిన వారు వస్తున్నారు. ఉపాధి అవకాశాల కోసం.. ఉద్యోగాల కోసం.. చదువుకోవటానికి.. ఇలా ఒకటి కాదు రెండు కాదు ప్రతి అంశానికి కేరాఫ్ అడ్రస్ గా మారుతోంది హైదరాబాద్. ఈ కారణంతోనే జనసాంద్రత విషయంలో దేశ రాజధాని ఢిల్లీని దాటిపోయింది భాగ్యనగరం. ఈ విషయాన్ని తాజాగా విడుదలైన తెలంగాణ రాష్ట్ర గణాంకాల శాఖ విడుదల చేసిన రిపోర్టులో వెల్లడయ్యాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఢిల్లీ మహానగరంలో ప్రతి చదరపు కిలోమీటర్ కు 11,313 మంది నివసిస్తుండగా.. హైదరాబాద్ జనసాంద్రత 18,161గా నమోదైంది. అంటే.. హైదరాబాద్ మహానగరంలోని ప్రతి చదరపు కిలోమీటర్ లో 18వేలకు పైగా ప్రజలు నివసిస్తున్న పరిస్థితి. ప్రపంచంలో అత్యధిక జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్ రాజధాని



మనీలాను చెబుతారు. అక్కడ ప్రతి చదరపు కిలోమీటర్ కు 43,079 మంది నివసిస్తుంటారు.

మన దేశానికి వస్తే అత్యధిక జనసాంద్రత కలిగిన మహానగరంగా ముంబయి నిలుస్తుంది. ఇక్కడ ప్రతి చదరపు కిలోమీటర్ కు 28,508 మంది ఉంటున్నారు. ఇక్కడో ఆసక్తికరమైన అంశాన్ని ప్రస్తావించాలి. హైదరాబాద్ మహానగరంలో జనసాంద్రత అంతకంతకూ పెరిగిపోతుంటే.. ఈ మహానగరి ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు జనసాంద్రత తక్కువగా ఉండటం గమనార్హం. బిహార్.. పశ్చిమ బెంగాల్ తో పోల్చినా కూడా తెలంగాణలో జనసాంద్రత తక్కువగా నమోదు అవుతోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3.5 కోట్లు. సగటున చదరపు కిలోమీటర్ కు 312 మంది మాత్రమే నివసిస్తున్నారు. అదే సమయంలో హైదరాబాద్ మహానగరంలో చదరపు కిలోమీటర్ కు నివసిస్తున్న వారు 18,161తో పోల్చినప్పుడు జనాభా ఎంత ఎక్కువగా ఉన్నారన్న విషయం అర్థమవుతుంది. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో 2036 నాటికి యువ జనాభా తగ్గి పెద్దవయస్కుల జనాభా పెరుగుతుందన్న ఆందోళనకర అంశం వెల్లడైంది. 2011తో పోలిస్తే 2036 నాటికి తెలంగాణలో 34 ఏళ్ల లోపు వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోనుంది. అదే సమయంలో పెద్ద వయస్కుల జనాభా పెరగనుంది. జనాభా నియంత్రణ విధానాల్ని పాటించటంతో జననాల రేటు తగ్గిపోవటమే కారణంగా చెబుతున్నారు. 2011లో తెలంగాణలో రాష్ట్రంలో ఏడాది అంతకంటే తక్కువ వయసున్న చిన్నారులు 5.79 లక్షల మంది. 2036 నాటికి చిన్నారుల సంఖ్య 3.94 లక్షలకు తగ్గిపోతారని చెబుతున్నారు. ఇదే విధంగా మిగిలిన వయస్కుల విషయంలోనూ ఉంటుందని చెబుతున్నారు. ఈ కారణంతోనే ఎక్కువ మంది పిల్లల్ని కనాలన్న మాట ఇప్పుడు నుంచి తరచూ వస్తోంది.

# 13 సొంత విమానాలతో ఖతార్ దేశాధినేత ఆస్తుల విలువ?



**ఇంగ్లండ్:** ఖతార్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీ రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చారు. ప్రధాని మోదీ ఢిల్లీ ఐజీఐ విమానాశ్రయంలో ఆయనకు కౌగిలింతతో స్వాగతం పలికారు. హమద్ అల్ థానీ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో సమావేశమై ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరిపారు. ఒక దేశాధ్యక్షుడు భారతదేశంలో అడుగుపెట్టడం అంటే అక్కడ ప్రోటోకాల్, ప్రభుత్వ లాంఛనాలతో గౌరవం వగైరా అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. అంతేకాదు ఆ దేశాధ్యక్షుడి ప్రత్యేకతలు, సంపదల రేంజ్ గురించి సహజంగానే ప్రజల్లో ఆసక్తి నెలకొంటుంది. షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీ నికర ఆస్తి ఎంత? అంటే... ఖతార్‌లోని గ్రాండ్ దోహా రాయల్ ప్యాలెస్‌లో అతడు నివసిస్తున్నాడు. దీని విలువ సుమారు 1 బిలియన్ అమెరికన్ డాలర్లు. ఈ ప్యాలెస్‌లో 100 కంటే ఎక్కువ గదులు, బాల్‌రూమ్‌లు, దాదాపు 500 కార్ల పార్కింగ్ సౌకర్యం ఉన్నాయి. రాజభవనంలోని కొన్ని భాగాలలో క్లిష్టమైన బంగారు చెక్కడాలతో తీర్చిదిద్దారు. షేక్ తమమ్ కి మూడు బిలియన్ల విలువైన యాచ్ కూడా సొంతంగా ఉంది. ఇది కాకుండా అతడి వద్ద 13 విమానాలు ఉన్నాయి. ప్రపంచంలోని అత్యంత సంపన్న చక్రవర్తులలో తొమ్మిదవ స్థానంలో అతడి పేరు నిలిచింది. అల్ థానీ కుటుంబ నికర ఆస్తి విలువ సుమారు 335 బిలియన్ ల అమెరికన్ డాలర్లుగా అంచనా. ఫ్యామిలీ వివరాలు: తమీమ్ బిన్ అల్ థానీ 3 జూన్ 1980న ఖతార్ రాజధాని దోహాలో జన్మించాడు. అతడు ఖతార్‌లో ప్రాథమిక విద్యను పూర్తిచేసి, ఉన్నత విద్య కోసం బ్రిటన్ వెళ్ళాడు. ఖతార్ ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం.. ఇంగ్లండ్ లో విద్యను పూర్తి చేసిన తర్వాత అల్ థానీ ఖతార్ సైన్యంలో పనిచేశాడు. అతడు తన ప్రారంభ విద్యను లండన్‌లోని ప్రతిష్టాత్మక హారో స్కూల్‌లో పూర్తి చేసాడు. ఆ తర్వాత రాయల్ మిలిటరీ అకాడమీ ఆఫ్ ఇంగ్లాండ్‌లో చేరాడు. అక్కడ 1998లో పట్టభద్రుడయ్యాడు.

ఖతార్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఆర్మీలో రెండవ లెఫ్టినెంట్‌గా పని చేసాడు. షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీ 25 జూన్ 2013న ఖతార్ రాష్ట్ర ఎమిర్‌గా తన బాధ్యతలను చేపట్టాడు. హమద్ అల్ థానీ కుటుంబం ఖతార్ ని 200 ఏళ్లుగా పాలిస్తోంది. షేక్ తమీమ్ మూడుసార్లు వివాహం చేసుకున్నాడు. 13 మంది పిల్లలను కన్నాడు. విలాసాలను ఆస్వాధించడంలో రాయల్ షేక్ లను మించి ఇంకెవరూ ప్రపంచంలోనే పుట్టరని చెబుతారు. ఖతార్ దేశాధినేతను ఎమీర్ అని గౌరవంగా పిలుస్తారు.

# ఏపీ, తెలంగాణకు వరద సాయం నిధులు



**న్యూఢిల్లీ :** దేశంలోని 5 రాష్ట్రాలకు విపత్తు, వరద సాయం కింద నిధులను విడుదల చేసింది కేంద్ర ప్రభుత్వం. ఏపీ, తెలంగాణ, నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల ఫండ్స్ రిలీజ్ చేసింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో బుధవారం జరిగిన ఉన్నత స్థాయి కమిటీ మీటింగ్?లో ఈ నిధుల విడుదలకు ఆమోదం లభించింది. 2024లో వరదలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుఫాను కారణంగా ప్రభావితమైన రాష్ట్రాలకు డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వం అదనంగా రాష్ట్రాలకు ఈ నిధులను అందజేస్తోంది. ఐదు రాష్ట్రాలకు విడుదల చేసిన రూ.1554.99 కోట్లలో ఏపీకి రూ.608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు, త్రిపురకు రూ.288.93 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, నాగాలాండ్?కు రూ. 170.99 కోట్లు కేటాయించింది. కాగా, 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలను వర్షాలు, వరదలు వణించిన విషయం తెలిసిందే. వరద నీరు ఉప్పొంగి ఏపీలో బుడమేరు వాగు, తెలంగాణలో మున్నేరు వాగు ఉగ్రరూపం దాల్చడంతో పదుల సంఖ్యలో మరణాలు సంభవించగా.. వందల సంఖ్యలో జనం నిరాశ్రయులయ్యారు. వరదల్లో సర్వస్వం కోల్పోయి నిస్సాహాయ స్థితిలో రోడ్డున పడ్డారు. దీంతో వరద బాధితులను ప్రభుత్వాలు ఆదుకున్నాయి. వరదల ధాటికి రోడ్లుకు కొట్టుకుపోవడం, కాలువలు తెగిపోవడంతో ప్రభుత్వానికి భారీగా నష్టం వాటిల్లింది. దీంతో వరదలతో అతలాకుతలమైన రాష్ట్రాన్ని ఆదుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రానికి విజ్ఞప్తి చేశాయి. వరదల వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్రానికి నివేదిక పంపగా.. తాజాగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

# యూరియా కొరత.. రైతుల కలత



**నర్సింహులపేట, ఫిబ్రవరి19 :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో యూరియా దొరక్క అన్న దాతలు ఇబ్బందులు పడుతున్నారు.. సహకార సంఘాలు, ఆగ్రోస్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో లేక అష్ట కష్టాలు పడుతున్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార కేంద్రానికి 444 సంచుల యూరియా వచ్చింది. రైతులు యూరియా కోసం బారులు తీరారు. ఒక్కొక్కరికి ఐదేసి సంచులు ఇచ్చారు. గంటల్లోనే యూరియా అయిపోవడంతో చాలామంది రైతులు నిరాశ చెందుతున్నారు. రబీ సీజన్ లో వరి, మొక్కజొన్న అధికంగా సాగు చేయడంతో ప్రస్తుతం వీటికి యూరియా వేయాల్సి ఉండడంతో డిమాండ్ బాగా పెరిగిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు యూరియా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# జన్నారంలో జిల్లా పాలనాధికారి ఆకస్మిక తనిఖీ



**జన్నారం, ఫిబ్రవరి 19:** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో బుధవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్ సుడిగాలి పర్యటన చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఉదయం 10:30 గంటలకు అకస్మికంగా జిల్లా పాలనాధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు ఎన్.విజయ్ కుమార్, విద్యార్థులతో మాట్లాడి, బోర్డుపై ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాయించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని ఆయన పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని వైద్యాధికారిణి జి.ఉమాశ్రీని, జె.లక్ష్మిని ఆస్పత్రిలోని ఇతర ఉద్యోగులను, ఆసుపత్రికి వచ్చిన రోగులను పలు ప్రశ్నలు అడిగి స్థితిగతులను తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని కిష్టాపూర్ గ్రామ సమీపాన ఉన్న కేజీబీవీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ఎం.శ్రీవాణి, విద్యార్థులతో ముచ్చటించి, డైనింగ్ హాల్ ను పరిశీలించి, వంట పని వారితో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి అధికారుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# కుమార్తెపై లైంగిక వేధింపులు

## లైట్ గా తీసుకోమంటూ భార్యకు భర్త హితవు




**హైదరాబాద్ :** 'మనం ఊరెళ్లిన సమయంలో నీ స్నేహితుడు మన ఇంటికి వచ్చి కూతురి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని.. రాత్రంతా ఇంట్లోనే నిద్రించాడని' భార్య తన భర్తకు చెప్పింది. చేసింది నా స్నేహితుడే కదా పోనీలే అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడమే కాకుండా లైట్ గా తీసుకో అంటూ భార్యకు హితబోధ చేశాడో భర్త. వివరాల్లోకి వెళితే బంజారాహిల్స్ రోడ్ నం.5లోని ఓ బస్తీలో నివసించే భార్యాభర్తలు తమ 14ఏళ్ల కూతురితో పాటు మిగతా ఇద్దరిని ఇంట్లోనే వదిలేసి ఈనెల 17వ తేదీన మహబూబ్‌నగర్‌కు వెళ్లారు. అదేరోజు రాత్రి ఆమె భర్త స్నేహితుడు మోహన్‌సింగ్, వారి ఇంటికి వచ్చాడు. ఇంట్లోనే మద్యం సేవించాడు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో నిద్రిస్తున్న బాలిక(14) గదిలోకి వెళ్లిన సోను ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. నోరు నొక్కి అక్కడే పడుకున్నాడు. ఆమె అరవడానికి ప్రయత్నించగా బెదిరించాడు. తెల్లవారుజామున 6గంటల ప్రాంతంలో అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

ఇంటికి వచ్చిన తల్లికి బాలిక జరిగిన విషయాన్ని చెప్పింది. ఇదే విషయాన్ని బాధిత తల్లి తన భర్త దృష్టికి తీసుకొచ్చింది..దీనికి భర్త వచ్చింది నా స్నేహితుడే కదా అంటూ భర్త నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చి ఈ విషయాన్ని లైట్ గా తీసుకో అంటూ భార్యకు క్లాస్ పీకాడు. దీంతో చిర్రెత్తుకొచ్చిన భార్య వెంటనే కుమార్తెను తీసుకుని బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ కు పరుగెత్తింది.. జరిగిదంతా చెప్పి భర్త, అతడి స్నేహితుడిపైనా కేసు నమోదు చేయించింది. పోలీసులు మోహన్‌సింగ్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.. ఇక భర్తకు పోలీసులు తమదైన శైలిలో కౌన్సెలింగ్ ఇచ్చారు.

# కారు బీభత్సం ఇద్దరు విద్యార్థులకు గాయాలు




**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా నార్సింగి పరిధిలో కారు బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో వారికి ప్రాణా పయం తప్పింది. స్థానికులు స్పం దించి గాయపడిన వారిని దగ్గరలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలి ంచారు. ఘటనా స్థలానికి చేర ుకున్న పోలీసులు ప్రాథమిక వివ రాలు సేకరించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమా నిస్తున్నారు. ప్రమాదం జరిగిందిలాశంకర్ పల్లి నుంచి నార్సింగికి ఇవాళ తెల్లవారుజామున ఇద్దరు విద్యార్థులు కారులో వస్తుండగా గండిపేట్ సమీపంలో సీబీఐటీ కళాశాల వద్ద పిల్లర్‌ను ఢీకొంది. దీంతో కారు నుజ్జునుజ్జయ్యింది.

# ఇంకో రెండ్రోజుల్లో పాక్‌తో మ్యాచ్ ఈ పరిస్థితుల్లో

ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తోన్న ప్రతిష్ఠాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వచ్చేసింది. తొలి మ్యాచ్ జరుగుతోంది. గ్రూప్ ఏలో భాగంగా న్యూజిలాండ్‌తో తలపడుతోంది పాకిస్తాన్. కరాచీ స్టేడియం దీనికి వేదిక. టాస్ గెలిచిన పాకిస్తాన్ ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత్ సహా ఎనిమిది దేశాలు– పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఇందులో తలపడనున్నాయి. భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ కూడా తటస్థ వేదిక దుబాయ్‌లో జరుగనున్నాయి. మిగిలినవి– కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో షెడ్యూల్ అయ్యాయి.గ్రూప్–ఏలో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్తాన్.. గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. తొలి గేమ్ ఎలా ఉండబోతోందనేది ఉత్కంఠభరితంగా మారింది. పాకిస్తాన్ తన రెండో మ్యాచ్‌లో భారత్‌ను ఢీ కొట్టబోతోండటమే దీనికి ప్రధాన కారణం. భారత్‌ను ఎదుర్కొనాల్సి ఉన్న నేపథ్యంలో న్యూజిలాండ్ మీద పాకిస్తాన్ ఎలా ఆడుతుందనే విషయం మీదే అందరి దృష్టి నిలిచింది.వచ్చే ఆదివారం భారత్– పాకిస్తాన్ తలపడనున్నవిషయం తెలిసిందే. దుబాయ్ వేదికగా ఈ ఫోరు సాగనుంది. టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా గత ఏడాది జూన్ 9వ తేదీన ఈ రెండు జట్లూ తలపడ్డాయి. ఆ తరువాత ఈ రెండు జట్లూ తలపడబోతోండటం ఇదే తొలిసారి. న్యూజిలాండ్‌పై గెలిచి బోణీ కొట్టాలనే పట్టుదలతో



ఉంది పాకిస్తాన్ టీమ్.ఈ పరిస్థితుల్లో టీమిండియాలో జోష్ నింపే వార్త వెలువడింది. జట్టు వైస్ కేప్టెన్ శుభ్‌మన్ గిల్.. ప్రమోషన్ పొందాడు. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లల్లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. టాప్ పొజీషన్‌లో నిలిచాడు. ఇప్పటివరకు ఈ స్థానంలో ఉన్న బాబర్ ఆజమ్.. దిగజారాడు. రెండో స్థానానికి చేరుకున్నాడు.ఇంగ్లాండ్‌తో ఇటీవలే ముగిసిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో గిల్ అద్భుతంగా ఆడటమే అతని ర్యాంకింగ్ మెరుగుపడటానికి కారణమైంది. ఈ మూడింట్లోనూ అతను చెలరేగాడు. మూడో వన్డేలో సెంచరీతో అదరగొట్టాడు. తొలి మ్యాచ్‌లో 87, రెండో దాంట్లో 60 పరుగులు చేశాడు. ఆ సిరీస్ మొత్తానికీ టాప్ స్కోరర్ అతనే. మొత్తం 259 పరుగులు తన ఖాతాలో వేసుకున్నాడు గిల్.ఫలితంగా అతని పాయింట్లు భారీగా పెరిగాయి. 796 పాయింట్లతో అగ్రస్థానాన్ని అందుకున్నాడు. వన్డే ర్యాంకింగుల్లో అగ్రస్థానానికి చేరుకోవడం గిల్‌కు ఇదే తొలిసారి. ఒకరకంగా ఇన్ని పాయింట్లను సాధించడం కూడా ఫస్ట్ టైమే. 773 పాయింట్లతో పొజీషన్‌కు దిగజారాడు.

# బోణీ కొడితేనే పాకిస్తాన్‌కు బేరం తుదిజట్టులో

ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తోన్న ప్రతిష్ఠాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వచ్చేసింది. నేడు తొలి మ్యాచ్ జరుగనుంది. గ్రూప్ ఏలో భాగంగా ఈ ట్రోఫీకి ఆతిథ్యాన్ని ఇస్తోన్న పాకిస్తాన్‌తో న్యూజిలాండ్ తలపడబోతోంది. కరాచీ స్టేడియం దీనికి వేదిక. ఈ మధ్యాహ్నం 2:30 గంటలకు పోరు మొదలవుతుంది. మార్చి 9వ తేదీన ఫైనల్.భారత్ సహా ఎనిమిది దేశాలు– పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఇందులో తలపడ నున్నాయి. భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ కూడా తటస్థ వేదిక దుబాయ్‌లో జరుగనున్నాయి. మిగిలినవి– కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో షెడ్యూల్ అయ్యాయి.గ్రూప్–ఏలో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్తాన్.. గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడ నున్నాయి. తొలి గేమ్ ఎలా ఉండబోతోందనేది ఉత్కంఠభరితంగా మారింది. పాకిస్తాన్ తన రెండో మ్యాచ్‌లో భారత్‌ను ఢీ కొట్టబోతోండటమే దీనికి ప్రధాన కారణం. టఫ్ఫెస్ట్ రైవల్ భారత్‌ను ఎదుర్కొనాల్సి ఉన్న నేపథ్యంలో న్యూజిలాండ్ మీద పాకిస్తాన్ ఎలా ఆడుతుందనే విషయం మీదే అందరి దృష్టి నిలిచింది.వచ్చే ఆదివారం భారత్– పాకిస్తాన్ తలపడను న్నవిషయం తెలిసిందే. దుబాయ్ వేదికగా ఈ ఫోరు సాగనుంది. టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా గత ఏడాది జూన్ 9వ తేదీన ఈ రెండు జట్లూ తలపడ్డాయి. ఆ తరువాత ఈ రెండు జట్లూ తలపడబోతోండటం ఇదే తొలిసారి.న్యూజిలాండ్‌పై గెలిచి బోణీ కొట్టాలనే పట్టుదలతో ఉంది పాకిస్తాన్ టీమ్. దీనికోసం మెరికల్లాంటి ప్లేయర్లను




తుదిజట్టులో చోటు కల్పించడం ఖాయంగా కనిపిస్తోంది. వికెట్ కీపర్ బ్యాటర్ కమ్ కేప్టెన్ మహ్మద్ రిజ్వాన్, ఫకర్ జమాన్, మాజీ కేప్టెన్ బాబర్ ఆజమ్, షహీన్ షా అఫ్రిది, నసీమ్ షా.. వంటి బ్యాటర్లు, బౌలర్లతో బలంగా ఉందా జట్టు.తొలి మ్యాచ్ ఆడబోయే తొలి జట్టులో– మహ్మద్ రిజ్వాన్ (కేప్టెన్– వికెట్ కీపర్), ఫకర్ జమాన్, బాబర్ ఆజమ్, సవూద్ షకీల్, సల్మాన్ అలీ అఘా, ఖుష్దిల్ షా, తయ్యబ్ తాహిర్, షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షా, అబ్రార్ అహ్మద్, మహ్మద్ హస్నైన్‌కు చోటు దక్కొచ్చు.న్యూజిలాండ్ తుదిజట్టులో– డెవాన్ కాన్వే, విల్ యంగ్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, టామ్ లాథమ్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ సాంట్నర్ (కేప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, నాథన్ స్మిత్, జాకబ్ డఫీ, విలియం ఓరూర్కీ ఆడే అవకాశాలు ఉన్నాయి.

# టాస్ గెలిచిన పాక్ బ్యాటింగ్ కు దిగిన కివీస్




కరాచీ ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభపు మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్తాన్, న్యూజి లాండ్ జట్లు తడపడుతున్నాయి.. నేటి మ్యాచ్ లో పాకిస్తాన్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది.. నాలుగు ఓవర్లు ముగిసే నాటికి బ్లాక్ క్యాప్స్ 24 పరుగులు చేశారు. ఇక ఈ మ్యాచ్ లో . డిఫెండింగ్ ఛాంప్ పాకిస్తాన్ తమ హెూమ్ గ్రౌండ్స్‌లో ఆడుతుండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. పాక్‌ను వారి సొంత గడ్డపై ఓడించడం ఏ జట్టుకైన పెద్ద సవాలే. బ్యాటింగ్, బౌలింగ్ అన్ని విభా గాల్లో పాక్ టీమ్ పటిష్టంగా ఉంది. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, మాజీ సారథి బాబార్ ఆజమ్, ఫఖర్ జమాన్, సౌద్ షకీల్, ఉస్మాన్ ఖాన్, తయ్యబ్ తాహీర్‌లతో కూడిన బ్యాటింగ్ ఆర్డర్ ఎలాంటి బౌలింగ్ లైనప్‌నైనా ఈజీగా చిత్తు చేయగలదు. అలాగే బౌలింగ్‌లో నసీమ్ షా, షాహిన్ షా అఫ్రిదీ, హరీస్ రవూఫ్, అబ్రార్ అహ్మద్ లతో పాటు ఫహీమ్ అష్రఫ్, ఖుష్దిల్ షా, సల్మాన్ ఆఘా లాంటి ప్రమాదకరమైన ఆల్‌రౌండర్లు ఉండటం పాక్‌కు అదనపు బలం.ఇక న్యూజిలాండ్ విషయానికి వస్తే.. ఈ జట్టు కొద్దికాలంగా పెను సంచలనాలు సృష్టి స్తోంది. తమ సొంత మైదనాల్లోనే కాకుండా విదేశీ పర్యటనలలోనూ చిరస్మరణీయ విజ యాలు సాధిస్తూ ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపెడుతుంది. ఇటీవల పాకిస్తాన్‌లో జరిగిన త్రై పాక్షిక సిరీస్‌ను కూడా న్యూజిలాండ్ గెలుచుకుంది. ఫైన ల్లో ఆతిథ్య పాకిస్తాన్‌ను చిత్తు చేసి విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో మొత్తం మూడు మ్యాచ్‌లు ఆడిన కివీస్ పాకిస్తాన్‌ను రెండు సార్లు, దక్షిణాఫ్రికాను ఒక సారి ఓడిం చింది. ఇక ఈ జట్టులో స్టార్ ఆటగాళ్లకు కొదువేలేదు. బ్యాటిం గ్, బౌలింగ్ అన్ని విభాగాల్లో కివీస్ చాలా స్ట్రాంగ్‌గా ఉంది. కాగా, ఆ జట్టు స్టార్ పేసర్ ఫెర్గ్యూసన్ గాయంతో చివరి నిమిషంలో ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. అతడి స్థానంలో కైల్ జామిసన్ కివీస్ జట్టులో చేరాడు. మొత్తంగా ఇరుజట్లు ఈ మ్యాచ్‌లో తమ పూర్తి స్థాయి బలబలగాలతో బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాయి. రెండు జట్లలో కూడా స్టార్ ఆటగాళ్లు ఉండటంతో ఈ మ్యాచ్ హెూరాహెూరీగా జరగడం ఖాయం.

# నష్టాలతో ప్రారంభమైన షేర్ మార్కెట్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9:26 సమయానికి నిఫ్టీ 96 పాయింట్లు నష్టపోయి 22,852కు చేరింది. సెన్సెక్స్ 322 పాయింట్లు దిగజారి 75,653 వద్ద ట్రేడవుతోంది.దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నష్టాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో మిశ్రమ సంకేతాల నడుమ సూచీలు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి.ముఖ్యంగా ఇన్ఫోసిస్, టీసీఎస్, సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం వంటి ప్రధాన షేర్లలో విక్రయాలు సూచీలపై ఒత్తిడి పెంచుతున్నాయి. దీంతో సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి.సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం, టీసీఎస్, టెక్‌మహీంంద్రా, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఎన్టీపీసీ, టాటా స్టీల్, టాటా మోటార్స్, కోటక్ మహీంంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభాల్లో కదలాడుతున్నాయి.

# ఈ జనరేషన్‌లో అతడే బెస్ట్ ప్లేయర్.. కుండబద్దలు కొట్టిన యువరాజ్



క్రికెట్‌లో బెస్ట్ ప్లేయర్ ఎవరు? అనేది ఎప్పటికీ ముగిసిపోని చర్చ. ఆ ఆటగాడు గొప్ప? అంటే ఆ ఆటగాడు గొప్ప? అంటూ ఫ్యాన్స్ నిత్యం గొడవపడుతుంటారు. అయితే ప్రతి తరంలో ఒకరిద్దరు క్రికెటర్లు మాత్రం అద్భుతమైన ఆటతీరుతో గేమ్‌పై చెరగని ముద్ర వేస్తారు. అలాంటి వాళ్లే బెస్ట్ అని సీనియర్ క్రికెటర్లు, ఎక్స్‌పర్ట్స్ మెచ్చుకుంటారు. ఇప్పుడు టీమిం డియా లెజెండ్ యువరాజ్ సింగ్ కూడా ఓ ఆటగాడ్ని ఇలాగే ప్రశంసించాడు. ఈ జనరే షన్‌లో అతడే బెస్ట్ అంటూ పొగడ్తల వర్షం కురిపించాడు. మరి.. యువీ లాంటి దిగ్గజం నుంచి ప్రశంసలు అందుకున్న ఆ ప్లేయర్ ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..‘ఈ జనరేషన్‌లో విరాట్ కోహ్లీ అత్యుత్తమ ఆటగాడు. అతడ్ని నేను కింగ్ కోహ్లీ అని పిలుస్తుంటా. చాలా ఏళ్ల పాటు అతడు మహావిరాట్‌గా కొనసాగాడు. కెరీర్‌ను గమనిస్తే.. 15 నుంచి 18 ఏళ్ల పాటు భీకర ఫామ్‌లో కొనసాగాడు. ఇది మామూలు విషయం కాదు. అతడి గ్రాఫ్ కూడా అదే రేంజ్‌లో ఉంది. ఈ తరంలో అన్ని ఫార్మాట్లలోనూ బెస్ట్ ప్లేయర్‌గా కోహ్లీని చెప్పొచ్చు. అతడికి పోటీనే లేదు’ అని యువరాజ్ చెప్పుకొచ్చాడు. చాంపియన్స్ ట్రోఫీ ఆరంభం నేపథ్యంలో ఓ స్పోర్ట్స్ చానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న యువీ.. కోహ్లీని మించినోడు లేడంటూ పొగడ్తల్లో ముంచెత్తాడు.చెమటలు కక్కుతూ..చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయ్‌కు చేరుకున్న విరాట్ కోహ్లీ నెట్ సెషన్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నాడు. కెరీర్ చరమాంకంలో ఉండటంతో మళ్లీ చాంపియన్స్ ట్రోఫీ ఆడే అవకాశం కనిపించడం లేదు.

అందుకే చివరి చాంపియన్స్ ట్రోఫీలో పరుగుల వరద పారించి టోర్నీని చిరస్మరణీయం చేసుకోవాలని కోహ్లీ భావిస్తున్నాడు. మైలురాళ్ల కంటే జట్టు విజయమే ధ్యేయంగా ఆడాలని అనుకుంటున్నాడట విరాట్. టీమ్ గెలుపు కోసం ఏం చేయడానికైనా వెనుకాడొద్దనే ఉద్దేశంతో గంటల కొద్దీ నెట్ సెషన్స్‌లో చెమటలు కక్కుతున్నాడని సమాచారం. ఈ తరుణంలో యువీ చేసిన వ్యాఖ్యలు అతడిలో మరింత కాన్ఫిడెన్స్ నింపుతాయని చెప్పొచ్చు.

# దిగొచ్చిన పాకిస్థాన్.. భారత్ అంటే పైరు అనుకుంటివా..

చాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందే పాకిస్థాన్‌కు ఘోర అవమానం చోటుచేసుకుంది. భారత్‌తో ఆడుకుందామని భావించిన దాయాది తాను తీసిన గోతిలో తానే పడింది. మెగా టోర్నీ స్టార్ట్ అవడానికి ముందు రీసెంట్‌గా కరాచీ స్టేడియంలో జరిగిన ఓ ఘటన వివాదానికి దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ మైదానంలో అన్ని దేశాల జెండాలను ప్రదర్శించి, ఒక్క భారత జెండాను ప్రదర్శించకపోవడంతో దాయాదిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో దిగొచ్చిన పాక్ క్రికెట్ బోర్డు.. దిద్దుబాటు చర్యలు చేపట్టింది.

అంతకంతా అనుభవించాల్సిందే!పెద్ద పెట్టున విమర్శలు రావడంతో బుద్ధి తెచ్చుకున్న పాకిస్థాన్.. కరాచీ స్టేడియంలో తాజాగా భారత పతాకాన్ని ప్రదర్శించింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన నెటిజన్స్.. భారత్ అంటే ఫైరు అనుకుంటివా.. కాదు, వైల్డ్ ఫైరు అని కామెంట్స్ చేస్తున్నారు. ఇండియాతో పెట్టుకుంటే ఇలాగే ఉంటుందని వార్నింగ్ ఇస్తున్నారు. బోర్డర్‌లోనే కాదు.. క్రికెట్‌లోనూ భారత్‌తో పెట్టుకోవద్దని హెచ్చరిస్తున్నారు. మెగా టోర్నీలో ఇరు జట్ల మధ్య జరిగే మ్యాచ్‌లో పాక్‌కు పరాభవం తప్పదని.. అంతకంతా అనుభవించాల్సిందేనని చెబుతున్నారు. జెండా



ప్రదర్శించకపోవడం తర్వాత మళ్లీ దిద్దుబాటు చేయడం లాంటి పనులతో పీసీబీ పరువు పోగొట్టుకోవడం తప్ప సాధించిందేమీ లేదని దుయ్యబడుతున్నారు.ఏకంగా 12 వేల మందితో..భారత జెండా వివాదాన్ని పక్కనబెడితే.. పాక్‌లో మెగా టోర్నీ కోసం భారీగా సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. ఆ దేశంలో 29 ఏళ్ల తర్వాత జరుగుతున్న మేజర్ ఈవెంట్ కావడంతో అక్కడి ప్రభుత్వం ఆటగాళ్ల భద్రత, మ్యాచ్‌ల నిర్వహణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అన్ని మ్యాచులకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. టోర్నీలో పాల్గొనే అన్ని జట్లకు కలిపి 9 స్పెషల్ చాప్టర్ ఫ్లైట్స్ అందుబాటులోకి తీసుకొచ్చింది. మ్యాచులకు ఆతిథ్యం ఇస్తున్న కరాచీ, లాహోర్, రావల్పిండిలో 12 వేల మంది పోలీసులతో పహారాను ఏర్పాటు చేసిందని తెలుస్తోంది. సెక్యూరిటీ కోసం 18 మంది సీనియర్ ఆఫీసర్లు, 54 మంది డీఎస్పీలు, 135 మంది ఇన్‌స్పెక్టర్లు, 1200 మంది అప్పర్ సబ్‌ఆర్డినేట్లు, 10,556 మంది కానిస్టేబుల్స్, 200 మంది మహిళా పోలీసు అధికారులను నియమించారని సమాచారం.

# మరికాసేపట్లో ప్రారంభం కానున్న మినీ వరల్డ్ కప్ సంగ్రామం తొలి మ్యాచ్ లో పాక్ తో కివీస్ ఢీ

**కరాచీ:** క్రికెట్ అభిమానులను అలరించేందుకు నేటి నుంచే పాకిస్తాన్ వేదికగా ఐసీసీ మెగా సమరం ఛాంపియన్స్ ట్రోఫీ 9వ ఎడిషన్ ప్రారంభమైంది. వన్డే ఫార్మాట్‌లో జరిగే ఈ మినీ వరల్డ్ కప్‌కు ఫుల్ క్రేజ్ ఉంది. నేడు మొదలయ్యే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ (సీటీ)–2025 మార్చి 9న జరిగే ఫైనల్‌తో ముగియనుంది.2017లో చివరిసారి ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించారు. ఆ తర్వాత కోవిడ్, ఇతర కారణాలతో ఈ మెగా ఈవెంట్‌ను ఐసీసీ కొనసాగించలేక పోయింది. కానీ, ఇప్పుడు దాదాపు 8 ఏళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించేందుకు అంత ర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి నడుం బిగించింది. ఈ మ్యాచ్ ఆతిథ్య హెూదాను డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్తాన్ దక్కించుకుంది. తొలి మ్యాచ్ అతిథ్య దేశం పాకిస్తాన్ బ్లాక్ క్యాప్స్ న్యూజీలాండ్ తో తలపడనుంది

ఇక ఈ మెగా టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్–ఎలో భారత్‌తో పాటు డిఫెండింగ్ ఛాంపి యన్ పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఉన్నాయి. అలాగే గ్రూప్–బి లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, అఫ్గానిస్తాన్ జట్లు పోటీ పడుతు న్నాయి. గ్రూప్ దశలో అన్ని జట్లు తమ గ్రూప్‌లోని జట్లతో ఒకసారి తలపడతాయి. ఆ తర్వాత రెండు గ్రూపుల నుంచి తలో 2 జట్లు సెమీ–ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.మ్యాచ్‌లు ఎక్కడ జరగనున్నాయి?2025 ఛాంపియన్స్ ట్రోఫీ




సమయంలో, మొత్తం 4 స్టేడియాలలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో పాకిస్తాన్ నుంచి 3 స్టేడియంలు, దుబాయ్ నుంచి 1 స్టేడియాన్ని ఎంపిక చేశారు. పాకిస్తాన్‌లో, కరాచీలోని నేషనల్ స్టేడియం, లాహోర్‌లోని గడాఫీ స్టేడియం, రావల్పిండిలోని రావల్పిండి క్రికెట్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతాయి. దుబాయ్‌లో, టీం ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆడుతుంది. ఈ టోర్నమెంట్‌లో అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతాయి. టాస్ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.టైటిల్ ఫేవరేట్ గా టీమ్ ఇండియా..కొద్ది కాలంగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలు చేస్తున్న టీమిండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. అలాగే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు మంచి రికార్డు ఉంది. ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఛాంపియన్స్ ట్రోఫీ జరగగా.. అందులో భారత్ రెండు సార్లు విజేతగా నిలిచింది. ఇప్పుడు మూడో టైటిలే లక్ష్యంగా రోహిత్ సేన ఈ మెగా పోరుకు సిద్ధమైంది. మరోవైపు ఆస్ట్రేలియా కూడా రెండు సార్లు సీటీ టైటిళ్లను సొంతం చేసుకుంది. పాకిస్తాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాలు కూడా చెరొక సారి విజేతగా నిలిచారు.టీం ఇండియా మ్యాచ్‌ల షెడ్యూల్..టీం ఇండియా ఈ నెల 20న తన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఆ తర్వాత టీం ఇండియా తన రెండో మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరుగుతుంది. ఆ తర్వాత, గ్రూప్‌లో తన చివరి మ్యాచ్‌లో, మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడుతుంది. ఆ తరువాత సెమీ–ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి.న్యూజిల్యాండ్ తో పాక్ ఢీ..ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభపు మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్తాన్, న్యూజి లాండ్ జట్లు తడపడుతున్నాయి..ఇక ఈ మ్యాచ్ లో . డిఫెండింగ్ ఛాంప్ పాకిస్తాన్ తమ హెూమ్ గ్రౌండ్స్‌లో ఆడుతుండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. పాక్‌ను వారి సొంత గడ్డపై ఓడించడం ఏ జట్టుకైన పెద్ద సవాలే. బ్యాటింగ్, బౌలింగ్ అన్ని విభా గాల్లో పాక్ టీమ్ పటిష్టంగా ఉంది. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, మాజీ సారథి బాబార్ ఆజమ్, ఫఖర్ జమాన్, సౌద్ షకీల్, ఉస్మాన్ ఖాన్, తయ్య బ్ తాహీర్‌లతో కూడిన బ్యాటింగ్ ఆర్డర్ ఎలాంటి బౌలింగ్ లైనప్‌నైనా ఈజీగా చిత్తు చేయగలదు. అలాగే బౌలింగ్‌లో నసీమ్ షా, షాహిన్ షా అఫ్రిదీ, హరీస్ రవూఫ్, అబ్రార్ అహ్మద్ లతో పాక్‌కు అదనపు బలం.

# చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో మణిశర్మ రక్తదానం!



సాధారణ ప్రజలు, చిరంజీవి అభిమానులే కాదు... సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి.మెగాస్టార్ చిరంజీవి వెండితెరపై నటనతో అలరించడమే కాదు... ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఆపన్నులను సైతం ఆదుకుంటూ ఉంటారు. దాని ద్వారా ఎంతోమందికి ప్రాణదానం చేస్తుంటారు. లక్షలాదిమంది అభిమానుల రక్తదానంతోనే ఈ బృహుత్ కార్యాన్ని నిర్వహిస్తున్నానని చిరంజీవి చెబుతుంటారు. విశేషం ఏమంటే... సాధారణ ప్రజలు, చిరంజీవి అభిమానులే కాదు... సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి.తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి. ఈ సందర్భంగా మణిశర్మ మాట్లాడుతూ "ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవిగారి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానం చేయటం అనేది సంతోషంగా ఉంది. ఇది నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి" అన్నారు.చిరంజీవి పిలుపును కర్తవ్యంగా భావించి ఈ మహత్కార్యంలో భాగమై రక్తదానం చేసిన మణిశర్మకు బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. పాటలకు స్వరాలు కూర్చడమే కాదు.. మానవత్వానికి చిరునామాగా నిలవడమూ తెలుసునని మణిశర్మ నిరూపించారని కొనియాడారు.

# బేబీ జాన్ భలే ఆఫర్



వరుణ్ ధావన్ కీర్తి సురేశ్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'బేబీ జాన్' గత డిసెంబర్‌లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇటీవల అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అందుబాటులోకి వచ్చింది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాను చూడాలంటే రూ. 349 రెంట్ చెల్లించాల్సి ఉంది. కాని, బుధవారం నుంచి ఈ సినిమాను ఉచితంగా చూసే అవకాశం కల్పించింది అమెజాన్. హిందీ, తమిళ్, తెలుగుతోపాట్లు 9 భాషల్లో సబ్ టైటిల్స్‌తో ఈ సినిమాను చూడొచ్చు.కాలీస్ దర్శకత్వం వహించిన చిత్రమిది. 'బేబీ జాన్'తో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చింది కీర్తి సురేశ్. అందుకు కారణం సమంతే అని తెలిపింది. 'తెరి' సినిమాకు రీమేక్‌గా ఈ చిత్రం రూపొందింది. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సమంత నటించారు. దీన్ని రీమేక్ చేయాలని మేకర్స్ భావించినప్పుడు కీర్తిని తీసుకోవాలని సమంత సలహా ఇచ్చారట. అలా తనకు 'బేబీ జాన్' అవకాశం వచ్చిందని కీర్తి సమంతకు కృతజ్ఞతలు తెలిపారు. తమిళంలో సమంత నటించిన పాత్రను హిందీలో నటించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు కీర్తి.బేబీ జాన్ కథ:తన కుమార్తె ఖుషీతో కలిసి కేరళలో ఓ మారుమూల గ్రామంలో జీవిస్తుంటాడు జాన్ (వరుణ్). బేకరీ నడపుతూ సంతోషంగా బతుకుతుంటారు. ఖుషీ టీచర్ తారతో జాన్‌కు స్నేహం ఏర్పడుతుంది.

## బుచ్చిబాబుకు అంత నమ్మకం ఏంటో..




గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు కాంబినేషన్‌లో ఆర్‌సీ 16 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే! జాన్వీ కపూర్ హీరోయిన్. తాజాగా నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'బాపు' చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా బుచ్చిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ సినిమాపై ఆయన ఆసక్తికర కామెంట్ చేశారు. "మా నాన్న చాలా కష్టపడి మమ్మల్ని పెంచారు. ఆయన మా నుంచి భౌతికంగా దూరమై ఏడాది అవుతోంది. 'ఉప్పెన' సినిమా విడుదల సమయంలో ఆయన చేసిన పని ఇంకా గుర్తుంది. థియేటర్ గేట్ బయట నిలబడి 'సినిమా బాగుందా' అని వచ్చిన వారందరినీ అడిగేవారట. ఆయన సినిమా కూడా చూడకుండా థియేటర్‌కు వచ్చిన వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నేను ప్రస్తుతం తీస్తున్న రామ్‌చరణ్ సినిమా బాగుందా అని ఎవరినీ అడగాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది కచ్చితంగా హిట్ అవుతుంది" అని చెప్పారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోను ఫ్యాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఇటీవల శంకర్ దర్శకత్వంలో చరణ్ హీరోగా వచ్చిన భారీ చిత్రం గేమ్ ఛేంజర్ ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో అభిమానులు ఆరర్‌సీ 16పై అంచనాలె పెంచుకున్నారు. 'బాపు' ఈవెంట్‌కు దర్శకుడు నాగ్ అశ్విన్ కూడా అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ..
"తెలుగు ఆడియన్స్ చాలా మంచివాళ్లు. సినిమా బడ్జెట్‌ను చూడరు. కథ బాగుంటే కచ్చితంగా హిట్ చేస్తారు. ఈ సినిమా కూడా హిట్ కావాలని కోరుకుంటున్నాను. నేను తండ్రి అయిన తర్వాత ఆ గొప్పతనం తెలిసి వచ్చింది" అని అన్నారు.

# యాంకర్‌తో రాజమౌళి లవ్‌స్టోరీ.. సీన్ మామూలుగా లేదు



టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళి సినిమాల్ని డైరెక్ట్ చేయడమే కాదు.. ఆయన తీసే సినిమాల్లో అప్పుడప్పుడు ఏదో ఒక మూలన అతిథి పాత్రలో మెరుస్తుంటారు. సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో ఆయన కనిపించిన సంగతి తెలిసిందే. సినిమాల్లోనూ కాదు గతంలో ఓ సీరియల్‌లోనూ ఆయన నటించారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అందులో ఆయనకో లవ్ ట్రాక్ ఉంది. అది ఎవరితో అనుకుంటున్నారా? ఇప్పటి పాపులర్, హాట్ యాంకర్ రష్మీ గౌతమ్‌తో. వీరిద్దరికీ లవ్ స్టోరీ ఏంటి అనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ చదివేయండి..ఇప్పుడు స్టార్ యాంకర్‌గా, నటిగా కొనసాగుతున్న రష్మీ కెరీర్ బిగినింగ్‌లో టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసింది. ఆమె ప్రధాన పాత్ర పోషించిన సీరియల్ 'యువ'. అప్పట్లో ట్రెండ్ సృష్టించిన ఈ సీరియల్‌లో రాజమౌళి గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. అందులో రష్మి రేడియో జాకీగా పని చేస్తుంది. రాజమౌళి రేడియో వ్యూవర్‌గా రోజు గంటలపాటు మాట్లాడటంతో లవ్ పుట్టికొస్తుంది. అది ఎంత వరకూ వెళ్లింది అనేది ట్రాక్. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు వండర్‌గా ఫీల్ అవుతున్నారు. వీరిద్దరూ ఎప్పుడు నటించారు? ఇదెప్పుడు జరిగిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరేమో ఇది నిజం కాదని.. ఏఐ జనరేటెడ్ వీడియో అని కామెంట్స్ చేస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన రాజమౌళి 'శాంతి నివాసం' అనే సీరియల్‌తో దర్శకుడిగా మారారు. తదుపరి ఆయన స్టూడెంట్ నం. 1'తో వెండితెరకు దర్శకుడిగా పరిచయమయ్యారు. అక్కడి నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకూ జక్కన్న సాధించిన ఘనత అందరికీ తెలిసిందే!

# శేఖర్ కమ్ముల తీర్చిదిద్దిన 'లీడర్' రానా




కొత్తవారిని పరిచయం చేయడంలో మొదటి నుంచీ దర్శకుడు శేఖర్ కమ్ముల తనదైన బాణీ పలికిస్తూ వస్తున్నారు. పదిహేనేళ్ళ క్రితం 'లీడర్' లోనూ రానా దగ్గుబాటి హీరోగా పరిచయం చేశారు శేఖర్ కమ్ముల ఆ సినిమా తరువాత నటునిగా ఒక్కో మెట్టూ ఎక్కుతూ రానా 'భళ్ళాల దేవుడి'గా జనం మదిలో నిలిచారు. యావద్భారతాన్నీ తన నటనతో ఆకట్టుకుంటూ మరికొన్ని సినిమాల్లోనూ రానా అలరించారు. అందుకు పునాది వేసిన చిత్రంగా 'లీడర్' నిలచిపోయింది. 2010 ఫిబ్రవరి 19న జనం ముందు నిలచిన 'లీడర్' మంచి ఆదరణ చూరగొంది. ప్రపంచ రికార్డు నెలకొల్పిన 'సురేశ్ ప్రొడక్షన్స్' సంస్థ వారసుడైన రానాను హీరోగా పరిచయం చేసింది మరో ప్రఖ్యాత నిర్మాణ సంస్థ 'ఏవీయమ్ ప్రొడక్షన్స్' కావడం విశేషం! ఇంకో విశేషమేంటంటే, 'లీడర్' చిత్రాన్ని పంపిణీ చేసింది మరో ప్రముఖ సంస్థ 'గీతా ఆర్ట్స్' పంపణీ చేయడం మరింత విశేషం!శేఖర్ కమ్ముల తెరకెక్కించే కథల్లో హృదయాలను హత్తుకొనే సన్నివేశాలు తప్పనిసరిగా ఉంటాయి. 'లీడర్'లోనూ అదే పంథాలో సాగారు శేఖర్. ముఖ్యమంత్రి అయిన తండ్రి మరణించగానే విదేశాల నుండి వచ్చిన హీరో, తరువాత పరిస్థితులను పసిగట్టి తానే ముఖ్యమంత్రి అవుతాడు. ఆ పదవికోసం హీరో దాయాది సోదరుడు కూడా ప్రయత్నిస్తూ ఉంటాడు. ముఖ్యమంత్రిగా తన పదవి నిలుపుకోవడం కోసం అడ్డదారులు తొక్కవలసి వస్తుంది. ఆ విషయాన్ని తన కన్నతల్లికి చెబుతాడు హీరో. తన కొడుకు ఓ 'లీడర్' కావాలని కోరుకున్నాను కానీ, ఓ 'పొలిటీషియన్' కాకూడదని చెబుతుందామె. తల్లి మరణంతో పరివర్తన చెందిన హీరో నిజాయితీగా ఎన్నికల్లో నించుని జనం మదిని గెలుస్తాడు – ఇదీ 'లీడర్' కథ! శేఖర్ ఈ కథను పలు సెన్సిటివ్ సీన్స్ తో రక్తి కట్టించారు.

## 'అఖండ2' బాలయ్య పారితోషికం.. మరీ ఇంత దారుణమా?

నందమూరి నటసింహం బాలకృష్ణ అగ్ర కథానాయకులైన చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ కన్నా అత్యధిక విజయాలు సాధిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. మొన్నటివరకు చిరంజీవి అగ్ర భాగాన నిలబడగా, ఇప్పుడు బాలయ్య ప్రథమస్థానంలో నిలబడ్డారు. అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకూ మహారాజ్ సినిమాలతో వరుసగా రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి రికార్డును నెలకొల్పాడు. త్వరలోనే మరో రెండు విజయాలను తన ఖాతాలో వేసుకొని అత్యంత అరుదైన డబుల్ హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో బాలయ్య ఉన్నారు.



అందుకనుగుణంగా కథలను, దర్శకులను ఎంపిక చేసుకుంటున్నారు.రెండో కూతురు జోక్యంతో మారిన బాలయ్య జాతకంవాస్తవానికి బాలయ్య కరోనాకు ముందు వరుసగా ఫ్లాప్స్ రావడంతో చాలా ఇబ్బందులు పడ్డారు. తర్వాత బాలయ్య రెండో కూతురు తేజస్విని జోక్యం చేసుకొని ఎటువంటి కథలు, ఏ తరహా దర్శకులను ఎంపిక చేసుకోవాలనే నిర్ణయాలను ఆమె కూడా ఇస్తున్నారు. దీంతో బాలయ్య జాతకం మారిపోయిందని చెప్పొచ్చు. తాజాగా మరోసారి బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ2 లో నటిస్తున్నారు. దీన్ని పాన్ ఇండియా సినిమాగా విడుదల చేయబోతున్నారు. ఈ సినిమా షూటింగ్ సెట్ లో బాలయ్య ఫొటో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అఖండ హిందీ వెర్షన్ కు యూట్యూబ్ లో వచ్చిన ఆదరణను బట్టి మరింత శక్తివంతంగా బోయపాటి అఘోరా పాత్రను తీర్చిదిద్దారు.ఈ సినిమా కోసం బాలకృష్ణ రూ.35 కోట్ల పారితోషికాన్ని అందుకుంటున్నారు. పారితోషికం విషయంలో నిర్మాతలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే బాలయ్య దాన్ని గురించి పెద్దగా ఆలోచించేవారు కాదు. అయితే వీరసింహారెడ్డి నిర్మించి మైత్రీ మూవీస్, భగవంత్ కేసరి నిర్మించి సన్ షైన్, డాకూ మహారాజ్ నిర్మించిన సితార నాగవంశీ బాలయ్య అడగకుండానే పారితోషికాన్ని పెంచి ఇచ్చారు. ఇప్పుడు అఖండ2కు కూడా నిర్మాతలే రూ.35 కోట్లు ఇస్తుండటంతో వాటిల్లో నుంచే డబ్బు ఖర్చు చేసి సంగీత దర్శకుడు తమన్ కు ఖరీదైన కారును బాలయ్య బహుమతిగా ఇచ్చారు.

## తండేల్ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్..?..ఇంత త్వరగానా..!



టాలీవుడ్ స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య, డ్యాన్సింగ్ క్వీన్ సాయి పల్లవి లీడ్ రోల్?లో తెరకెక్కిన చిత్రం తండేల్. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ చందూ మొండేటి తెరకెక్కించిన ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయింది. రూ. 100కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. చైతా కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. మంచి లవ్ అండ్ ఎమోషన్స్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించిన ఈ సినిమా ఆడియన్స్ కి బాగానే కనెక్ట్ అయింది. ముఖ్యంగా ఈ సినిమాలో లవ్ ట్రాక్ సాంగ్స్ ఆకట్టుకున్నాయి. చైతూ, సాయి పల్లవి నటన అందరినీ ఆకట్టుకుంది.అయితే తండేల్ మూవీ ఓటిటి రిలీజ్ డేట్ పై సోషల్ మీడియాలో పెద్ద ప్రచారమే నడుస్తోంది. ఈ సినిమా ఓటిటి రైట్స్ ప్రముఖ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్ దక్కించుకుంది. ఇందుకోసం దాదాపుగా రూ.30 కోట్లు పైగా మేకర్స్ కి చెల్లించినట్లు సమాచారం. అయితే తండేల్ మూవీ మార్చి7న ఓటిటిలోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# నటరత్న నటసమ్రాట్ తో విశ్వనాథ్



మహానటులు నటరత్న యన్.టి.రామారావు నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు ఇద్దరితోనూ కళాతపస్వి కె.విశ్వనాథ్ కు విడదీయరాని అనుబంధం ఉంది. తాను బి.యస్సీ, పూర్తి చేసి రాగానే విజయా-వాహినీ సంస్థలో ప్రముఖ సౌండ్ ఇంజనీర్ ఎ.కృష్ణన్ వద్ద అసిస్టెంట్ రికార్డిస్ట్ గా చేరారు విశ్వనాథ్. అలా యన్టీఆర్ హీరోగా నటించిన తొలి చిత్రం 'షావుకారు'కు పనిచేశారు విశ్వనాథ్. ఆ చిత్రానికి పి.వి.కోటేశ్వరరావు అనే రికార్డిస్ట్ ఉండేవారు. అలాగే 'షావుకారు' చిత్రంలో కీలక పాత్ర పోషించిన వి. శివరామ్ కూడా రికార్డిస్ట్ గా చేసేవారు. వారి వద్ద అసిస్టెంట్ గా విశ్వనాథ్ తన సినీజీవితం ఆరంభించారు. విజయా సంస్థ నిర్మించిన అనేక చిత్రాలకు సౌండ్ విభాగంలో పనిచేశారు విశ్వనాథ్. అంతేకాదు, ఆయన తండ్రి కాశీనాథుని సుబ్రహ్మణ్యం విజయ సంస్థ ప్రతినిధిగా వారు నిర్మించే చిత్రాల షూటింగ్ వ్యవహారాలు, పంపిణీ చేసే సినిమాల విడుదల చూసుకొనేవారు. అలా విజయా సంస్థలో ఉండగానే యన్టీఆర్ తో కె.విశ్వనాథ్ కు మంచి అనుబంధం ఏర్పడింది. యన్టీఆర్ కూడా 'మా పంతులుగారబ్బాయి' అంటూ విశ్వనాథ్ ను ఎంతో గౌరవించేవారు.సౌండ్ ఇంజనీర్ గా పనిచేసిన తరువాత విశ్వనాథ్ ఎడిటింగ్ లోనూ కాస్త పరిజ్ఞానం పెంచుకున్నారు. దాంతో ఎడిటర్-డైరెక్టర్ అయిన ఆదుర్తి సుబ్బారావు బాగా నచ్చారు. ఆదుర్తి తెరకెక్కించిన "చదువుకున్న అమ్మాయిలు, మూగమనసులు" వంటి చిత్రాలకు అసోసియేట్ గా పనిచేశారు. ఆ సినిమాల సమయంలోనే 'అన్నపూర్ణ' సంస్థాధినేత దుక్కిపాటి మధుసూదనరావు దగ్గరయ్యారు విశ్వనాథ్.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794